సూర్య దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 25 డిసెంబర్ 2023 : పేజీలు 10

# రాయలసీమకు అన్యాయం చేయడం భావ్యమా!

**- రైలు మార్గానికి మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయాలి**

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:**ఏపి సిఎం జగన్ రాయలసీమ వాసిగా ఉంటూ.. రాయలసీమకు తీరని ద్రోహం, అన్యాయం చేయడం బాధాకరం, దురదృష్టకరమని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రాయలసీమ ప్రాంత రైతులు, వినియోగదారులు, అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం అప్పటి కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం కడప–రాయచోటి–మదనపల్లి–బెంగళూరు నూతన బ్రాడ్గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు పనులు పూర్తయ్యాయని, రాష్ట్ర వాటా కింద నిధులు విడుదల చేయని కారణంగా పనులు నిలిచిపోయాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, రైల్వేశాఖ పనులు పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతావని తులసిరెడ్డి హెచ్చరించారు.

# పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనం



- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
- సింహాద్రిపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్
- రూ 36.03 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- రూ 11.6 కోట్లతో రోడ్డు వెడల్పు సుందరీకరణ
- రూ 5.5 కోట్లతో వైఎస్సార్ పార్క్
- రూ 3.19కోట్లతో తహసీల్దార్ కార్యాలయం
- రూ 2 కోట్లతో పోలీస్ స్టేషన్
- రూ 3.16 కోట్లతో ఎంపీడీఓ కార్యాలయాలు.. ప్రారంభోత్సవం



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం సింహాద్రిపురం లో నూతనంగా నిర్మించిన రోడ్డు వెడల్పు సుందరీకరణ పనులు, వైఎస్సార్ పార్క్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఎంపీడీఓ కార్యాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. పాడా నిధులతో పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండల కేంద్రంలో రూ 11.6 కోట్లతో నూతనంగా సుందరీకరరించిన రోడ్లు, జంక్షన్ లను మొదట ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో ఫోర్ లైన్ సిసి రోడ్, బి.టి రోడ్ జంక్షన్ లు ఉన్నాయి. అనంతరం రూ 5.5 కోట్ల నిధులతో 1.5 ఎకరాల్లో సుందరంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పార్కును ఆయన ప్రారంభించారు. ఇందులో ఎంట్రీలో ప్లాజా వాటర్ ఫౌండేషన్,చిన్నపిల్లల ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, వైఎస్ఆర్ విగ్రహం..లను

మిగతా 2లో

# డబ్బు ఇచ్చుకో... ఆన్లైన్ పుచ్చుకో!

- జోరుగా సాగుతున్న అసైన్డ్ భూముల దందా!
- ఐదేకరాల ఆన్లైన్‌కు లక్ష పైమాటే అంట!
- గుట్టు చప్పుడు కాకుండా అసైన్డ్ కార్యక్రమం పూర్తి
- పేదలు మాత్రం కార్యాలయాల చుట్టూ, స్పందన అంటూ తిర గాల్సిందేనా?
- అసైన్డ్ భూ పంపిణీలలో కోట్లకు పడిగలెత్తుతున్న రెవెన్యూ అధికారులు
- రాజంపేట, రాయచోటి డివిజన్ పరిధిలోనే ఈ తంతు
- నిద్ర మత్తులో జిల్లా అధికారులు

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ నిత్యం తిరిగే దళారికే పనులు జరుగు తున్నాయే తప్ప మిగతా లబ్ధిదారులకు మొండిచేయి అంటూ నిజ మైన భూ లబ్దిదారులు వాపోతున్నారు. ఆ దళారు ల చేతికి డబ్బులు ముడి తేనే సిద్ధమవుతున్న ఫైలు ప్రశ్నించే కిందిస్థాయి అధికారులపై ఒత్తిళ్లు ఏళ్ల తరబడి రైతుల అనుభవంలో ఉన్న డికెటి, భూములు. పట్టాల కోసం ఎదురు చూశారు. గత 12 ఏళ్లుగా అసైన్డ్ చేయని ప్రభుత్వం ప్రస్తుతం అసైన్మెంట్ ద్వారా ఫైల్స్ సిద్ధం చేసి భూమిలేని పేదలకు డికెటి పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది. రైతు తహసీల్దార్ కార్యాలయానికి వెళితే ఎన్నెన్నో ఆంక్షలు పెడుతున్నారు. అసైన్డ్ భూపంపిణీలో దళారుల హవా సాగుతోంది. ఏళ్ల తరబడి రైతుల అనుభవంలో ఉన్న డికెటి, భూములు, పట్టాల కోసం ఎదురు చూశారు. గత 12 ఏళ్లుగా అసైన్డ్ చేయని ప్రభుత్వం ప్రస్తుతం అసైన్మెంట్ ద్వారా ఫైల్స్ సిద్ధం చేసి భూమిలేని పేదలకు డికెటి పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రైతు తహసిల్దార్ కార్యాలయానికి వెళితే ఎన్నెన్నో ఆంక్షలు పెడుతున్నారు అని కన్నీరు మున్నీరు కారున్తున్నారు. రైతుల కండ్ల ముందే దళారుల పనులు చక చక జరుగుతున్నాయి .ఇది ఎలా అని ఆలోచిస్తే తాసిల్దార్లు కొంతమంది దళారులను తన చేతిలో పెట్టుకొని డబ్బులే సంపాదనగా అసైన్డ్ ఫైలను సిద్ధం చేస్తున్నట్లు ఆరోపణలు



మిగతా 2లో



## సమాజ అవసరం ఈశ్వరరెడ్డి అక్షరం

### -వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** సమాజ అవసరాలపై కలం కదిపి ప్రజల వైపు నిలబడే రచయిత ఆచార్య ఈశ్వరరెడ్డి అని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ అన్నారు. సూర్య నారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి రచించిన 'నాలో నువ్వు (కవిత్వం)', 'సాహిత్యంలో సమాజం (విమర్శ)' పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం స్థానిక సి.పి.బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ రచయిత ఈశ్వరరెడ్డిలో క్రమశిక్షణ, కష్టపడేతత్వం కనిపిస్తుందన్నారు. 'నాలోనువ్వు' పుస్తకం కొంత చదివానని దాని పరమార్ధం తెలిసిందన్నారు. ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా రచనలు చేస్తారన్నారు. భావితరాలకు ఉపయుక్తం ఇవాళ విడుదల చేసిన పుస్తకాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాశ్చ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆచార్య ఈశ్వరరెడ్డి లోతైన అధ్యయనం చేయగల గొప్ప రచయిత అన్నారు. కేవలం అధ్యాపకులుగా మాత్రమే సమాజాన్ని చదివిన వ్యక్తి అన్నా రు. సమాజ శ్రేయస్సు కోసం ఈయన రచనలు సాగిస్తున్నారన్నారు. అలానే కవిత్వాన్ని కొంత పుంతలు తొక్కిస్తూన్నారన్నారు. ఆత్మీయ అతిథి ఇంటాక్ కడప చాప్టర్ లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ రచయితను అభినందిస్తూ పదివేల విలువ చేసే పుస్తకాలు తాను కొనుగోలు చేసి పంపిణీ చేస్తామన్నారు. గ్రంథాలయాలకు పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.అభ్యుదయ రచయితల సంఘం గౌరవ అధ్యక్షురాలు డా. పి. సంజీవమ్మ మాట్లాడుతూ ఈశ్వర్ కన్నీటి సీమ నుంచి నేటి 'నాలో నువ్వు' పుస్తకాల వరకు ఆయన అక్షరాలు సమజ ప్రయోజనాల దిశగా కదులుతాయన్నారు. అందరిని చదివింప చేస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య 'నాలోనీవు' పుస్తక పరిచయం చేస్తూ నూతనమైన పదబంధాలతో కవిత్వాన్ని సృష్టిస్తున్న ఈశ్వరరెడ్డి గతతరానికి భవిష్యత్తుత రానికి వర్తమాన వారధిలా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బ్రౌన్ భాష పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసారెడ్డి, సాహితీవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** నష్టాల బాటలో పయనిస్తున్న పూల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల రూరల్ అధ్యక్షుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పులివెందుల ప్రాంతంలో సాగవుతున్న పూల తోటలను ఆయన పరిశీలించారు. పూల సాగు, పెట్టుబడి, దిగుబడి, రాబడి తదితర అంశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అక్టోబర్ నుంచి పూల సాగు చేయడం రైతులకు అలవాటు అన్నారు. ఆహార, వాణిజ్య, వ్యాపార, ఉద్యాన పంటలతోపాటు పూదోటలు సాగు చేయడం రైతులు అలవాటు చేసుకున్నారన్నారు. అక్టోబర్ నుంచి మార్చి ఆఖరి వరకు వివిధ సందర్భాలు, పండుగలు, పర్వదినాలు, జాతరలు, తిరునాళ్ళ, చల్ల ముద్ద వేడుకలు వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ క్రమంలో పూలకు మంచి గిరాకీ ఉంటుందని రైతులు ఆశిస్తారు అన్నారు. పూలను స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాలకు కూడా ఎగుమతి చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాలు అమల్లో ఒకటైన రుణమాఫీ అందించి రైతులకు అండగా నిలుస్తామని ఆయన అన్నారు.

## గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్యోతి మనోవికాస కేంద్రం లో ని మానసిక వికలాంగుల కు బకెట్ లు ను ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి పంపిణి చేసారు అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగులకు సేవ చేయడం మానవత్వంతో కూడిన విధానమని అన్నారు ప్రతి ఒక్కరూ సేవాభావంతో జ్యోతి మనోవికాస కేంద్రానికి చేయూతను అందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు ఇలాంటి సేవ చేయడం ప్రతి ఒకరికి అందుబాటులోకి రావాలని సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన బాధ్యత ఉందన్నారు మానవ సేవ మాధవ సేవ అన్నారు ఈ కార్యక్రమం లో సెక్రటరీ పిరయ్య, సభ్యులు వైకుంఠ ప్రసాదు మాజీ డిపో మేనేజర్ పాల్గొన్నారు.




## పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనం

**(మొదటి పేజీ తరువాయి)**అందంగా ఏర్పాటు చేశారు. అనంతరం రూ 3.19కోట్ల పాడానిధులతో నిర్మించిన న్యూ తహశీల్దార్ ఆఫీస్ బిల్డింగ్ ను, రూ 2 కోట్ల నిధులతో నిర్మించిన న్యూ పోలీస్ స్టేషన్ ను,రూ 3.16 నిధులతో నిర్మించిన ఎంపీడీవో ఆఫీసును ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు,జెసి గణేష్ కుమార్, పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి,పులివెందుల ఆర్డీవో వెంకటేశం, నాయకులు, తదితరులు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం తహశీల్దార్ డి.మహబూబ్బాషా, ఎంపీడీవో జి కృష్ణమూర్తి, పోలీస్ అధికారులు, నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మండల వైకాపా ఇన్చార్జ్ దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైకాపా నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









## డబ్బు ఇచ్చుకో.... ఆన్లైన్ పుచ్చుకో !

**(మొదటి పేజీ తరువాయి)**వినిపిస్తున్నాయి. తన కిందిస్థాయి అధికారులు ప్రశ్నిస్తే వారిపై ఒత్తిడి తెచ్చి వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు డబ్బులు పోయినా పర్లేదుభూ పట్టా పొందాలని దళారులను ఆశ్రయిస్తే ముక్కు పిండి ఒక్కొక్క ఫైలుకు వేల నుంచి లక్షల, వసూలు చేస్తున్నారు. ఇందులో ఎవరి వాటా ఎంతనో దేవుడికి ఎరక, ఈ తంతు ఎక్కువగా ఒక రాజంపేట రాయచోటి డివిజన్ పరిధిలో సాగుతున్నట్లు కొందరీ నుంచి తెలిసిన సమాచారం.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి భూమి అందించాలనే సదుద్దేశంతో 12 సంవత్సరాలుగా లేని అసైన్మెంట్ కమిటీని తీసుకువచ్చి ప్రతి పేద రైతుకు అసైన్మెంట్ ', కమిటీ ద్వారా డిఫారాలు ఇచ్చేందుకు ఆరు నెలల కిందట ఆదేశాలు జారీ చేశారు దీంతో ఎంతోమంది పేద రైతులు తమ అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూమిని పట్టాలు పొందేందుకు తహసిల్దార్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు దళారుల ప్రమేయంతో వచ్చినట్లయితే సత్వరమే వాటికి అసైన్మెంట్ కమిటీలో చోటు కల్పిస్తున్నట్లు పలు విమర్శలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా దరఖాస్తు చేసుకొని సచివాలయ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించుకుని తాసిల్దార్ సంతకాలు లేక నేటికీ అసైన్మెంట్ కమిటీలో చోటు లేక ఎంతో మంది రైతులు తాసిల్దార్ కార్యాలయంచుట్టూ ప్రదక్షణ లు చేస్తున్నారు. స్కెచ్ల అప్రూవల్ కోసం సంతకాల కొరకు రైతులు సచివాలయం సర్వేయర్లు వెళ్లిన సంతకాలు చేయక కాలయాపన చేస్తున్నట్లు పలు విమర్శలు ఉన్నాయి. మధ్యవర్తుల ద్వారా వెళ్లిన ఫైళ్ళకు వెంటనే సంతకాలు చేసి ఇసైన్ కమిటీలో చోటు కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల అండతో గతంలో ప్రభుత్వ భూములు ఎటువంటి డిఫారాలు లేకుండా ఆన్లైన్ చేసుకున్న భూములకు ప్రస్తుతం అసైన్ కమిటీ లో చోటు కల్పిస్తున్నట్లు సమాచారం అన్నమయ్య జిల్లా లో కిందిస్థాయి సిబ్బంది ఏమైనా ప్రశ్నస్తే వారని వలు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. గతంలో గున్నికుంట్ల వీఆర్వోను మానసికంగా ఇబ్బందికి గురి చేయడంతో తాసిల్దార్ కార్యాలయం లో గోడకు తలబాదుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటనను బయటకు తెలియకుండా చేసిన విషయం విధితమే, ఒక్కో ఫైలుకు దళారులు పదివేల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. . దాఖలాలు లేవు. కేవలం నాయకులు ఇచ్చిన జాబి చాలా మండలాలలో కేవలం నాయరులు భూ తానో, అధికారులకు అనుకూలంగా ఉన్న జాబితానో, చెప్పిన వారికే పట్టాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం దాసులు కురిపించే వారి జాబితాను తయారు చేసు చేశారని, వారు అర్హుల అనర్హుల అనే విషయాన్ని , ఎక్కడ గ్రామసభలు నిర్వహించకుండా, పెట్టేసారని, భూమి లేని నిరుపేదలు ఆరోపిస్తున్నారు. మండలాల్లో భూ పంపిణీది అను వైన భూమి ఇప్పటికే కబ్జా దారుల కబంధ హస్తాల్లో ఇర్కొని పోయి ఉంది. మిగిలిన కొంత భూమి ఐన పేదలకు అందకుండా నాయకులు, అధికారులు కుమ్మక్కై భూ పంపిణీలో మిగిలిన భూమిని నొక్కేసేందురు బాగానే ప్రయ త్నాలు చేస్తు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొన్ని మండలాలలో భూ పంపిణీకి పంపించిన అర్హుల జాబితాను గాని, పాటించిన నిబంధనలను గాని పరిశీలిస్తే ఈసారి జరుగుతున్న భూ పంపిణీ ఎంత లోప భూయిష్టంగా ఉందో ఇట్టే అర్థమయిపోతుంది. మరి పేద ప్రజలకు పంపిణీ అని చెప్పిన ప్రభుత్వ ఆశయాలను నాయకులు అధికారులే తుంగలో తొక్కుతే, రాబోయే ఎన్నికల్లో పేదలు ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చేలా చేయడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.

## కులం పేరుతో బురద చల్లడం సరికాదు

**కడప మేజర్ న్యూస్:** బలిజ సమాజిక వర్గం ఎప్పుడూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ఉంటుందని, కొంత మంది అడ్రస్ లేని వ్యక్తులు కులానికి పార్టీకి అపాదించడం ఏంటని కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్ ప్రశ్నించారు. ఆదివారం ఈ సందర్భంగా కడప నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ బలిజ వర్గానికి సంబంధం లేని వ్యక్తులు తప్పుడు ప్రకటన ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కులానికి పార్టీకి అడ్డదారుల్లో విభేధాలు అపాదించడం సమంజసం కాదని, ధైర్యంగా ముందుకు వచ్చి మీడియా ముఖంగా నేరుగా చెప్పే దమ్ము లేని వ్యక్తులు ఇలా వ్యవహరించడం తగదన్నారు. బలిజ సామాజిక వర్గాలకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబులు మద్దతు గానే ఉంటారని, బలిజ సామాజిక వర్గానికి చెందిన తనకు కుడా చైర్మన్ పదవి ఇచ్చారని, ఈ నాయకుల ఆధ్వర్యంలోనే కడపలో భారీ శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దుష్ప్రచారం మనుకుంటే బాగుంటుందని, మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బలిజ నాయకులు కోలా కొండయ్య, ఎన్నారై తోట కృష్ణ, చెన్నంశెట్టి మురళి, కిరణ్, ప్రసాద్, సాయి దత్త, బండి బాబు, సత్యం, మహిళా నాయకురాలు పత్తి రాజేశ్వరి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా చీరల పంపిణి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రొద్దుటూరు ఒకటో వార్డు బొల్లవరం ఎస్సీ కాలనీలోని చర్చి వద్ద పోరెడ్డి సుజాత ఫౌండేషన్ తరపున పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా చీరల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, వార్డు ఇంచార్జ్ గోనా ప్రభాకర్ రెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బద్వేల్‌లో రితేష్ రెడ్డి పాదయాత్రకు బ్రహ్మరథం



**పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ :**పల్లె పల్లెకు రితేష్ అన్న పాదయాత్ర పేరుతో బద్వేలు తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి చేస్తున్న పాదయాత్రకు ఆదివారం రాత్రి బద్వేల్ లో ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు బద్వేల్ మండలం గొడుగునూరు క్యాంప్ శిబిరం నుంచి ఆదివారం మధ్యాహ్నం రితేష్ కుమార్ రెడ్డి పాదయాత్ర మొదలైంది ఆ గ్రామం నుంచి బోయిన పల్లె ఉత్పత్తి వారి పల్లె చింతల చెరువు అబ్బు సాహెబ్ పేట గ్రామాల మీదుగా బద్వేలు పట్టణం కు రాత్రి జరుగుతుంది బద్వేల్ కు చేరుకున్న రితేష్ కుమార్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది ఘనంగా స్వాగతం పలికారు గ్రామాల్లో బద్వేలు పట్టణంలో అడుగు అడుగున ఆయనకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఈ ఫ్లెక్సీలు పెద్ద స్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు వ్యక్తిగత అభిమానులు ఏర్పాటు చేశారు గత 17 రోజులుగా పాదయాత్ర జరుగుతుంది ఈ పాదయాత్రలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జ రోజన్నా క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచురి సూర్యనారాయణ రెడ్డి బి కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఓ రామచంద్రారెడ్డి, బి కోడూరు తెలుగుదేశం నాయకులు రామ్మోహన్ రెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోమేశుల పార్థసారథి బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి గ్రామీణ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి గొడుగునూరు టిడిపి నాయకుడు రవి మాజీ మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు రవిశంకర్ రెడ్డి తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ తెలుగుదేశం పార్టీ నాయకులు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ సీత వెంకటసుబ్బయ్య ఉసేనయ్య కృష్ణారెడ్డి రంతు ఇమామ్ హుస్సేన్ కెవి సుబ్బారెడ్డి కేపీఎం భాస్కర్ బిగ్బాస్ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో సాంస్కృతిక ప్రదర్శనలు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక పులివెందుల శిల్పారామంలో ఆదివారం క్రిస్మస్ పండుగ లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా శ్రీ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జనపదం మరియు వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చిన్నారులు అదివో అల్లదివో శ్రీహరి వాసము, ఓం మహాప్రాణ దీపం, ముద్దుగారే యశోదా, ఒక పారు ముగ్గురు దేవదాసులు,దండ కడియాల్, ఆ లింగ్ లింగ్ లింగ్ లింగిడి లింగ్డి కింద జంగిడి, ఎక్కుమామ బండిఎక్కు మామ తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్య కుమార్, పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసనకు మద్దతు తెలిపిన తులసి రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు ఐసిడిఎస్ కేంద్రం నందు నిర్విరామంగా ఆదివారం నకు 13 వ రోజుకు చేరిన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల న్యాయమైన కోరికల సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్లగుంట శ్రీరాములు,కడప జిల్లా కార్యదర్శి కైప జానకిరామ్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ సుబ్రహ్మణ్య శర్మ జమ్మలమడుగు మండల అధ్యక్షుడు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మంచాల పుష్ప రాజు జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు పదముత్తం రాజేష్ హాజరు కావడం జరిగింది. తులసి రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు తగిన న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు 13 రోజులుగా చేస్తున్న వాళ్ల నిరసనకు ఆయన మద్దతు తెలిపి వాళ్లు కోరుతున్న న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని కోరారు అంగన్వాడిలతో యుద్ధము తగదని తులసి రెడ్డి జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు అంగన్వాడీల దీక్షా ఖర్చులకు తులసి రెడ్డి చేతుల మీదుగా పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మానందరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



## పశుసంవర్ధక శాఖలో అక్రమ క్లస్టర్ విధానాన్ని ఆపివేయాలి



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలో తీసుకొచ్చిన అక్రమ క్లస్టర్ విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియర్స్ డిమాండ్ చేశారు. అదివారం కడప పట్టణంలోని బహుళార్ధ పశు వైద్య శాల లో నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియర్స్ జిల్లా చైర్మన్ నంద్యాల రాజశేఖర్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో రాష్ట్రస్థాయి అధికారులు ప్రతి సంవత్సరం ఆన్లైన్ ప్రగతి నివేదికలు, గ్రామీణ రైతాంగానికి మెరుగైన పశువైద్యం అని చెబుతూ అప్ గ్రేడైజేషన్, రీ డిప్లాయిమెంట్, రీ ఆర్గనైజేషన్, రేషనలైజేషన్ , ప్రస్తుతం క్లస్టర్ విధానం పేర్లతో ఈ శాఖలో అధికారుల పోస్టులను పెంచుకోవడం, క్షేత్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న దాదాపు 3500 మంది నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ పోస్టులను తగ్గించడం ఒక అలవాటుగా మారిపోయిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎటువంటి విధానపరమైన ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు క్లస్టర్ విధానం పేరుతో వెటర్నరీ డిస్పెన్సరీలో పని చేసే వెటర్నరీ అసిస్టెంట్లను, ఏరియా పశువైద్యశాలలో పనిచేసే లైవ్ స్టాక్ అసిస్టెంట్లను , గ్రామీణ పశు వైద్యశాలల్లో 20 నుండి 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ , వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అందరినీ రైతు భరోసా కేంద్రాలలో పని చేస్తున్న పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్లతో సమానంగా క్లస్టర్ విధానంలోకి తీసుకొచ్చేలా దుర్మార్గమైన ప్రతిపాదనలు తయారు చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశానికి జిల్లా చైర్మన్ నంద్యాల రాజశేఖర్, అన్నమయ్య జిల్లా చైర్మన్ జయప్రకాష్, కార్యదర్శి సదాశివయ్య, రాష్ట్ర కార్యదర్శి చాంద్ బాషా, సహా అధ్యక్షుడు ఎం విద్యాసాగర్ ట్రెజరర్ బాబు నాయక్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి వెంకటసుబ్బయ్య ,కార్యదర్శి సాల్మన్ రాజు, ట్రెజరర్ మోహన్ సాయి, సహ అధ్యక్షులు ఖాదర్ బాబు, వెటర్నరీ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జైపాల్, ఉపాధ్యక్షులు హిమబిందు, సురేష్ కుమార్ ,లక్ష్మీదేవి, షాహిదా బేగం, వెంకటసుబ్బయ్య ,పెంచలరాజు ,శివలక్ష్మి ,బ్రహ్మయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, మహదేవ, సురేష్ కుమార్, ఇమ్రాన్ భాష, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె పట్ల సీఎం తక్షణం సానుకూలంగా స్పందించాలి




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**జగన్మోహన్ రెడ్డి అంగన్వాడిల సమ్మె పట్ల తక్షణం స్పందించకపోతే రానున్న రోజుల్లో మీ ప్రభుత్వానికి తీవ్ర నష్టం జరుగుతుంది అన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయమని అడిగితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అని చెప్పి అంగన్వాడీలపై బెదిరింపు చర్యలు మానుకోవాలి తెలిపారు. 5 లక్షలు జీతం తీసుకుంటున్న చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డికి 48 సంవత్సరాల అంగన్వాడీల వెట్టి చాకిరీ ఎలా తెలుస్తుంది. అంగన్వాడిలా సమస్యలు సమ్మె పరిష్కారం చేయకపోతేగద్దె దిగండి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం అమలు చేయాలని గత 12 రోజులుగా రాష్ట్రంలో లక్ష ఆరువేల మంది అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సమ్మె కనపడలేదా, అంగన్వాడీల సమస్యలు ముఖ్యమంత్రి కి పెట్టావా? సమ్మె పరిష్కారం చేయకపోతే గద్దె దిగడం ఖాయమని సీపీఐ కార్యదర్శి ప్రసాద్ హెచ్చరించారు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచమని అడుగుతుంటే డబ్బులు లేవని చెప్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం లోని రుషికొండ లో కడుతున్న బంగ్లాకు 450 కోట్ల రూపాయలు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రజలకు, అంగన్వాడీలకు సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మునిరెడ్డి వెంకటరమణ మధు జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు “జగనన్నకు చెబుదాం - స్పందన” కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

### - కలెక్టర్ గిరీష పిఎస్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ఈనెల 25న సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా “జగనన్నకు చెబుదాం - స్పందన” అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ గిరీష ఓ ప్రకటన లో తెలిపారు.

## ఒంటరి మహిళపై పైశాచిక దాడి



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** దారిలో రాకూడదంటూ ఒంటరిగా ఉన్న మహిళపై ప్రత్యర్థులు పైశాచిక దాడికి పాల్పడ్డ సంఘటన శనివారం నిమ్మనపల్లి మండలంలో జరిగింది. ఘటనపై బాధితురాలి కుటుంబీకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మండలంలోని అగ్రహారం పంచాయతీ మంచి కుంటపల్లికి చెందిన శంకర భార్య లలిత(26) పొలం వద్దకు వెలుతుండగా దారికి అడ్డంగా కంచెవేసి ప్రత్యర్థులు సునీల్ వెంకటరమణ వర్గీయులు, ఒంటరి గున్న లలితపై కర్రలతో పైశాచికంగా దాడికి పాల్పడ్డారన్నారు.

## విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలి



**కడప మేజర్ న్యూస్:** తాను చేస్తున్న పనిలో అంకితభావంతో పనిచేస్తూ విధులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఆదివారం కడప స్మిత్ రోడ్డులోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్లో సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, అందులో భాగంగా మాస్టర్ ట్రైనర్ గా విచ్చేసిన ఖాదర్ బాషా మాట్లాడుతూ ఉద్యోగి క్రమశిక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు జాబ్ చార్ట్ ప్రకారం కచ్చితంగా పని చేయాలన్నారు, ఏవైనా తప్పిదాలు జరిగినట్లయితే ఆ ఉద్యోగం పై సీసీఏ రూల్స్ పరిగణలోకి వస్తాయన్నారు, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మంచి అవగాహన పెంచుకొని తమ విధుల్లో మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ దేవరాయల బలిజ అన్న సత్రం చైర్మన్ విజయ్ కుమార్‌కు ఘనంగా సన్మానం..!

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో అహోబిలంలోని శ్రీ కృష్ణదేవరాయల కాపు, తెలగ,బలిజ అన్న సత్రం చైర్మన్ శెట్టి విజయకుమార్ ను పాశం ఎస్టేట్ చైర్మన్ పాశం లక్ష్మి నరసయ్య ఘనంగా సన్మానించారు. ఆదివారం దువ్వూరులోని లక్ష్మీ నరసయ్య ఆహ్వానం మేరకు శెట్టి విజయకుమార్ దువ్వూరు వచ్చారు. ఈ సందర్భంగా రాజకీయ భవిష్యత్తుపై చర్చించడం జరిగిందని లక్ష్మీనరసయ్య తెలిపారు. విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు బలిజ సంఘం నాయకులు మిరిటిరి రామచంద్రుడు, మిని కొండయ్య,సంజీవ రాయుడు, పాపినేని రామ్మోహన్, అర్ధాకుల కృష్ణయ్య, జయరాముడు, నాగేశ్వరరావు ,భరత్, హరీష్,రమణ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలి



**- ముస్లింలను విస్మరిస్తే.. అధోగతే...**

**- అధికార, ప్రతిపక్షపార్టీలు గుర్తించి మైనార్టీలకు సీటు కేటాయించాలి**

**- రాయచోటిలో అధిక శాతం ఉన్న ముస్లింలు**

**- పార్టీల వారిగా విడిపోయినా ఎన్నికల సమయానికి ఏకమవుతామంటున్న ముస్లిం యువత**

**- తమకు సరైన గుర్తింపు ఇవ్వకుంటే ఎలాంటి త్యాగాలకైన సిద్ధమంటున్న ముస్లింలు**



ప్రజాస్వామ్యంలో ఓటు గొప్ప ఆయుధం కానీ ఓటు రాజకీయం వల్ల మైనార్టీలు చాలా వరకు మోసపోయారు శతాబ్దాలుగా భారతీయ జీవన ప్రవంతిలో మమేకమై ముస్లింలు స్వతంత్ర భారతదేశంలో ఎదుర్కొంటున్న దుర్బల పరిస్థితులకు ఈ రాజకీయం కూడా ఒక కారణం అన్నది వాస్తవం. దీనితో ముస్లిం సమాజం ఒక వింత పరిస్థితిని లోనయింది. మన జనాభాలో ఘననీయంగా ఉన్న ముస్లిం అభివృద్ధికి విస్మరిస్తే సర్వతో ముఖాభివృద్ధి కుంటుపడుతుందన్నది కాదనలేని వాస్తవం. అందుకే ముస్లింలకు విద్యాప˘రంగా ఆర్థిక పరంగా చట్టసభల్లో ప్రాతినిధ్య పరంగా తగిన అవకాశాలు కల్పించాలి. ఈ బాధ్యత అన్ని మెజారిటీ రాజకీయ పార్టీలతో పాటు పాలనలో ఉన్న పార్టీల పై కూడా ఉండాలి. అన్నమయ్య జిల్లాలో రాయచోటి, మదనపల్లి రెండు నియోజక వర్గాలలో ముస్లిం మైనార్టీల జనాభా ఎక్కువగా ఉంది భారీ సంఖ్యలోనే. రాయచోటి నియోజకవర్గం లోని 90 వేల ఓటర్లు ఉన్నారు. పై రెండు నియోజకవర్గాల్లో ముస్లిం అభ్యర్థి ఎవరైనా గెలుపొంది అవకాశం మెండుగా ఉన్నాయి. మిగిలిన వాటిల్లో గెలుపోటములను ముస్లింలు నిర్ణయించే స్థితిలో ఉన్నారని చెప్పవచ్చును.సమాజంలో ఉన్న తక్కువ జనాభా ఉన్న వర్గాలు మిగిలిన వర్గాలను పాలిస్తున్నారు. రాయలసీమ లోని జిల్లాలోనూ ముస్లింలు అధికంగా ఉన్నారు విద్య ఆర్థిక సామాజిక రాజకీయ పరంగా ముస్లింలు బాగా వెనుకబడి ఉన్నారని అధికార లెక్కలే తేటతెల్లం చేస్తున్నాయి.ముస్లింలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు దక్క లేకపోవడం చాలా బాధాకరం. వైసిపి, తెలుగుదేశం మైనార్టీలను విస్మరిస్తే.. కాంగ్రెస్ మైనార్టీలను ఆదుకోవడానికి సిద్ధంగా ఉంది. కాబట్టి రాయచోటిలో అత్యధిక శాతం ముస్లిం మైనార్టీలు ఉన్న ప్రదేశంలో అధికార ప్రతిపక్ష పార్టీలు సీటు కేటాయించకపోతే కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలను అక్కున చేర్చుకోవడానికి సిద్ధంగా ఉంది.

మన అన్నమయ్య జిల్లా అంతా ముస్లింలు విస్తరించి ఉన్న రాయచోటి, మదనపల్లి రెండు నియోజకవర్గాల్లో అధిక సాంద్రత కలిగి ఉన్నారు. జిల్లాలోని సగం మండలాల్లో ముస్లింల జనాభా ఎక్కువగానే ఉన్న జిల్లాలో మాత్రం అన్ని మండలాల్లో ముస్లిం జనసాంద్రత 14% శాతం వరకు అత్యధికంగా ఉంది. తొలుత ఇప్పుడు న్యాయకత్వాలు బాగానే చేస్తున్నాయని భ్రమలను వీడాలి. వివిధ రాజకీయ పార్టీలు నేతలు ముస్లింలను భ్రమ పెట్టే రీతిలో టోపీలు ధరించి, ఇఫ్తార్ విందులు ఇస్తే, ముస్లింలు అభివృద్ధి కారు. కావున అలాంటి కపట రాజకీయాల పట్ల సరైన అంచనాకు రావాలి. వారి వల్ల వారి న్యాయకత్వం వల్ల మనకు అభ్యున్నతి రాదని గ్రహించిన ముస్లింలు పార్టీల వారీగా విడిపోయి ఉన్న ముస్లిం భేదాభిప్రాయాలను అనైక్యతను విడిచి ముస్లింలందరూ ఒకటే అనుకొని పార్టీలకు అతీతంగా ముస్లిం అభ్యర్థులను గెలిపించుకోవాలన్న గట్టి నిర్ణయం ఎన్నికలు రాక ముందే తీసుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాయచోటి పట్టణంలో 2019 ఫిబ్రవరి 3వ తేదీ ఇంటిగ్రేట్ ఫోరం ఫర్ ముస్లిం రైట్స్ సంస్థ, ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుమారు 7000 మంది ముస్లిం మైనార్టీలు పాల్గొన్న భారీ బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి పార్టీకే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని తీసుకున్న విషయం తెలుగుదేశం పార్టీ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీలకు తెలిసిపోయింది అన్న సమాచారం అందరికీ తెలిసిపోయింది. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమలో ఎక్కువ శాతం ముస్లిం జనాభా కలిగిన కర్నూల్, కడప, నంద్యాల, రాయచోటి, శ్రీశైలం, అనంతపురం, అర్బన్ ఆదోని, హిందూపురం, ప్రొద్దుటూరు, కదిరి, పీలేరు, ఆర్లగడ్డ, నందికొట్కూరు, గుంతకల్, మదనపల్లి, పుంగనూరు తో సహా 16 అసెంబ్లీ స్థానాలు నంద్యాల, రాజంపేట, కడప, కర్నూల్, హిందూపురం, అనంతపురం, 6 పార్లమెంటు స్థానాలు కేటాయించి ముస్లింలను గెలిపించుటకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ముస్లింల రాజకీయ అభివృద్ధి కోసం సార్వత్రిక ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ముస్లిం మైనార్టీలను వివిధ రాజకీయ పార్టీలు గుర్తించి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు కేటాయిస్తారా సవతి తల్లి ప్రేమ లేదా కన్నతల్లి ప్రేమ చూపిస్తారా..?! అన్న విషయం త్వరలో తెలిసిపోతుంది. రాయచోటి నియోజకవర్గం మన ఎమ్మెల్యేలు 1952,55లో రెండుసార్లు యరపరెడ్డి ఆదినారాయణ రెడ్డి, 1962లో రాచమళ్ళ నారాయణ రెడ్డి, 1967లో ఎం కృష్ణారెడ్డి, 1972 లో మహాల్ హబీబుల్లా, 1978,1983 రెండు మార్లు సుగవాసి పాలకొండ రాయుడు, 1985 మండిపల్లి నాగిరెడ్డి, 1990,92 ఉప ఎన్నికల్లో మండిపల్లి నారాయణరెడ్డి, 1994లో మళ్లీ ఒకసారి మండిపల్లి నారాయణరెడ్డి, 1999 లో మళ్లీ ఒకసారి సుగవాసి పాలకొండ్రాయుడు రాయుడు, 2004లో కూడా పాలకొండ్రాయుడు, 2009లో గడికోట శ్రీకాంత్ రెడ్డి, 2012-2014ఉప ఎన్నికలలో శ్రీకాంత్ రెడ్డి, 2019లో మళ్లీ ఒకసారి శ్రీకాంత్ రెడ్డికి రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా గెలుపొందిన పై సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు సహకరించినట్లే రాయచోటి నియోజకవర్గం ముస్లిం మైనారిటీలు ఎంతగానో ఆయా నాయకులకు ఓట్లు వేసి సహకరించి ఎంతగానో ప్రోత్సహించారు ఇది జగమెరిగిన సత్యం. జనాభా ప్రాతిపదికన ముస్లిం మైనార్టీలకు ప్రాంతీయ ప్రధాన పార్టీలు టికెట్లు ఇచ్చి ప్రోత్సహించాలి. ఎందుకు ప్రోత్సహించరు? ఇప్పటివరకు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన సామాజిక వర్గాలు ముస్లింలను ఎందుకు గెలిపించరు? అన్నది వంద మిలియన్ డాలర్ల ప్రశ్న గానే మిగిలిపోయింది.



" ఒకవేళ అధికార ప్రతిపక్షపార్టీలు ముస్లిం మైనారిటీలకు అవకాశం ఇవ్వకపోతే ,ప్రస్తుతం తెలంగాణ కర్ణాటకలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు టికెట్ ఇచ్చే అవకాశం ఉందని కుదిరితే కాంగ్రెస్ పార్టీ కి తమ ఓట్లువేసి తమసత్తా చాటుకుంటామని ముస్లింలు బహిరంగంగా చెప్పడం చర్చనీయాంశం అయింది"

**-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ భాష,**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలను సహించబోం

**- మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలనే కుట్రలను తిప్పికొడతామని ఆపార్టీ మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉద్రేకపూరిత ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని పార్టీని ముందుకు నడిపించిన అల్లా బకష్ మరియు ఎస్.రెడ్డి సాహెబ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.వారు పార్టీకి చేసిన సేవలకుగాను అధిష్టానం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా అల్లా బకష్,మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జిగా ఎస్.రెడ్డి సాహెబ్ లను నియమించిం దన్నారు. వారిరువురూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడుతుంటే దీనిని జీర్ణించుకోలేని సొంత పార్టీ నాయకులే ఇబ్బందులు పెడుతున్నారని,ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇకపోతే మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ బాధ్యతలను ఎస్.రెడ్డి సాహెబ్ తన భుజస్కంధాలపై వేసుకొన్నారన్నారు. ఆయన ప్రతిక్షణం తనను ఫోన్ ద్వారా సంప్రదిస్తూనే ఉన్నారన్నారు.అయితే అప్పటి నాయకత్వంతో తాను ఒదగలేక ఏడాది పాటు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నానని,అయితే రెడ్డి సాహెబ్ ప్రోత్సాహంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో భాగస్వామ్యమిన య్యానన్నారు.ఇందుకు తనకు మదనపల్లి మండలం రూరల్ అధ్యక్షుడి పదవిని కట్టబెట్టారని గుర్తు చేశారు.ఎవరి మోకాళ్ల కింద నీళ్లు తాగే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని,సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుంటోందని ఎందుకు తెలంగాణ, కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు.వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందని,తద్వారా రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని ఆయన ఉద్ఘటించారు.

# సీఎం అంగన్వాడి వర్కర్స్ పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ 13వ రోజు నిరసనలో ఆదివారం మద్దతుగా ప్రొద్దుటూరు జనసైనికులు పాల్గొన్నారు. జనసేన నాయకులు జిలాన్ బాషా మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్హెల్పర్స్ డిమాండ్లు న్యాయపరమైనవి అని క్రిస్మస్ బహుమతిగా వారి డిమాండ్లను తీర్చాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. వారి వినతులను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చే విధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి తెలియచేసి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిలాన్ బాషా, ప్రసాద్ రామాజీ, లక్ష్మణ్ సింగ్, హుస్సేన్, నాగరాజు, మధు, ప్రతాప్ పాల్గొన్నారు.




# శంకుస్థాపనలకే పరిమితమైన సీఎం జగన్

**-విలేకరుల సమావేశంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి**



**కడప, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాలో శంకుస్థాపనలకే పరిమితమయ్యాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూనిన్న సిఎం కడప జిల్లా పర్యటన వచ్చి కడప నగర ప్రజలకు నరకయాతన చూపించారని తెలిపారు. పోలీసుల వలయం లో సిఎం జగన్ పర్యటన తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఓటమి భయం పట్టుకున్నదని పోలీసు భద్రత కన్ను సన్నల్లోనే ఆయన పర్యటన కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. కడప జిల్లాకు ఇప్పటివరకు ఉక్కు ఫ్యాక్టరీకి మూడు తపాలుగా శిలాఫలకాలు వేశారని ఇచ్చిన హామీలను నెరవేర్చలేని సిఎం జగన్ అని ఆరోపించారు.ప్రతి ఏటా క్రిస్మస్ కు వచ్చి శంకుస్థాపన లు చేసి పోతున్నాడని ఆయన అన్నారు.ఇప్పటివరకు శంకుస్థాపన లు చేసిన వాటిలో 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదని నీటి ప్రాజెక్టు లు పూర్తి చేయలేదని అన్నారు.



## కళ్యాణ మండపానికి సహకరించాలని ముఖ్యమంత్రికి వినతి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** కోన గవేశ్వర స్వామి క్షేత్రం నందు కళ్యాణ మండపం నిర్మించేందుకు సహకరించాలని ఓబుల్ రెడ్డి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది.వాటిలో భాగంగా ఆదివారం ఇడుపులపాయ లో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి పులివెందుల మండలం లోని మోట్నూతల పల్లిగ్రామ సమీపంలో పంట పొలాలకు నీటి నిల్వ వనరుల కోసం ,కోన గవేశ్వర స్వామి క్షేత్రం నందు కళ్యాణ మండపం ఏర్పాటు గురించి వైయస్సార్సీ పి నాయకులు ముచ్చుకుంట్ల ఓబుల రెడ్డి అడగడం జరిగింది. మన ముఖ్యమంత్రి వెంటనే ఆమోదించి నందుకు పంచాయతీ ప్రజలు వారికి ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.

## ఒకసారి జనసేనకు జై కొట్టండి



### జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్

**సిద్దవటం మేజర్ న్యూస్** : వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఒకసారి జనసేనకు జై కొట్టాలని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పిలుపునిచ్చారు. మండలంలోని కడపాయపల్లి, ఖాజీపల్లి, లింగంపల్లి గ్రామాల్లో ఆదివారం పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపల్లి గ్రామస్తులు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ కు ఓ మహిళ మంగళహారతి పట్టి పెద్ద ఎత్తున స్వాగతం పలికి పూలమాల వేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లింగంపల్లి గ్రామంలో రోడ్ల పరిస్థితి చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందన్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రోడ్లు అద్వానంగా ఉన్నాయని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. మండల ప్రజలు జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమిని ఆదరించాలని సిద్ధవటం మండలంలోని మాచుపల్లి- ఖాదర్ బంగ్లా వంతెన కోసం కృషి చేస్తామన్నారు. సిద్దవటం మండల అభివృద్ధి కోసం పాటుపడ తానని రాజంపేట నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల్లో అభి. వృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజలకు కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనసేన సమన్వయ కర్త దినేష్ సమక్షంలో 100 మంది జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సాంబశివారెడ్డి, యువనేత జగన్, నాయకులు నాగరాజు, ఓబులయ్య, మహబూబ్ బాషా (బాబీ), జనసేన పార్టీ వీర మహిళలు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువగళం వాలంటీర్స్‌కు సన్మానం



### లోకేష్ పాదయాత్రలో వాలంటీర్స్ పాత్ర వెలకట్టలేనిది : మండిపల్లి

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్ తో పాటు చివరిదాకా నడిచి పాదయాత్ర విజయవంతం కావడంలో తమ వంతు పాత్రను పోషించిన రాయచోటి నియోజకవర్గానికి చెందిన వాలంటర్స్ మురళి నాయుడు, సిద్దార్థరెడ్డి, కుమార్ నాయుడు, హరి ప్రసాద్ యాదవ్, వెంకట రామిరెడ్డి, రాజేంద్ర నాయుడు, ప్రసన్ననాయుడు, సాయిప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్, ఓబులేసు గౌడ్ లను ఆదివారం స్థానిక మండిపల్లి భవన్ లో రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పూలదండలు, దుశ్శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్స్ ను అందజేశారు. అనంతరం వారికి విందును ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ఆయనకు అండగా నడిచిన వాలంటరీల పైన కేసులు పెట్టి ఎన్నో ఇబ్బందులు పెట్టినా భయపడకుండా పాద యాత్రలో పాల్గొన్నారని కొనియాడారు. వారిలో రాయచోటి నియోజకవర్గం నుంచి అత్యధిక మంది వాలంటీర్లుగా ఉండడం సంతోషించదగిన విషయమన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాలంటీర్లను విధాలుగా ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ, మదన, టిడిపి కార్యకర్తలు మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాంగ్రెస్ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపిన భారత్ జోడో యాత్ర

### - బిజెపికి తొత్తులుగా మారిన వైకాపా,టిడిపి,జనసేన - డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లా బకాష్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణులు స్ఫూర్తిని నింపిందని అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ ఎస్.కే.బాషాకు నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అల్లా బకష్ మాట్లాడుతూ దేశంలో అరాచక పాలన కొనసాగుతోందని,బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. దేశంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు.బిజెపి,బిజెపిని మద్దతు పలికే పార్టీలు,నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, సామా జికంగా,ఆర్థికంగా,రాజకీయంగా ఎదగనివ్వకుండా ఆనాటి నుండి ఈనాటి వరకు కుట్రలు పన్నుతూనే ఉన్నారన్నారు.ఇందులో భాగంగా మదనపల్లెలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది పట్టణ అధ్యక్షుడు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లా బకష్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుంద న్నారు.స్థానిక అన్ని సమస్యలు పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ద్వారా కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని అల్లా బకస్ హామీ ఇచ్చారు. ఇటు రాష్ట్రంలోగానీ,అటు కేంద్రంలోగాని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే స్థానికంగా పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇండియా కూటమితో 2024లో బిజెపి,బిజెపితో కలిసి ఉన్న పార్టీల కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అందరు బలపరిచి ఆయనకు ప్రధాన మంత్రిని చేసేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేవాలయంగా భావించే పార్లమెంటుపై దాడి జరగడమంటే ప్రజా స్వామ్యంపై జరిగినట్టే అన్నారు.పార్ల మెంటును రక్షించలేని భారత ప్రభుత్వం దేశ రక్షణను పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు.దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీలు ప్రజలకు బాసటగా నిలిచారన్నారు. అనంతరం మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రస్తుత పాలకులుగానీ,ప్రతిపక్ష నాయకులుగానీ 10 సంవత్సరాల నుంచి చేసింది ఏమిటో ప్రజకు చెప్పాలన్నారు.ఆ నాయకులు కేవలంఒకపక్కప్రజావ్యతిరేక పాలనను ప్రోత్సహిస్తూ కేవలం వారి సొంత స్వలాభాల కోసం పనిచేస్తున్నారు తప్ప ప్రజలకు చెప్పు కోవడానికి ఏదో ఒక నవరత్నాలు గురించి రక రకాలుగా డప్పు వాయించుకుంటు న్నారన్నారు. వాటి వల్ల మన అభివృద్ధి,ఆర్థిక వెసలు బాటులో కుంటుపడిందన్నారు. పరిశ్రమలు లేవు,పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల అధిక ధరలు, పెరిగి పోయాయని,ఏ విషయంలో అభివృద్ధి మనకు కనపడడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో అన్న మయ్య జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కె.మీనా కుమారి,ప్రధాన కార్యదర్శివి.వెంకటరమణ, కార్యదర్శిగా ఎల్. చలపతి, మదనపల్లె రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, నిమ్మనపల్లె మండల అధ్యక్షులు యస్.ముబారక్ ఖాన్, సీనియర్ మహబూబ్ పీర్, మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫీ,బిసి నాయకులు పాలేటి,మండలసీనియర్ నాయకులు పి.సోమశేఖర్, నారాయణ, రవి,టి.వి.రమణ, బి.శరత్ కుమార్ రెడ్డి,సుర్యా, విజయ్, ఆనందబాబు, మహిళా నాయకురాలు రిజ్వాన,ప్రమీల, ఈశ్వరమ్మతో పాటు మండల నాయకులు ఖాసీమ్, శుభాష్,సమీర్, యూత్ నాయకులు భయ్యారెడ్డి, భానుప్రకాష్ రెడ్డి,చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాస జయంతి వేడుకలకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు

### - కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,బైపాస్ రోడ్డు సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న శ్రీరామతులసమ్మ కళ్యాణ మండపం నందు ఈనెల 26వ తేదీ అనగా రేపు (మంగళవారం) శ్రీశ్రీశ్రీ భక్తకనక దాస 536వ జయంతి వేడుకలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ సంఘం 8వ వార్షికోత్సవ వేడుకలకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తునట్లు కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ ఏపీ అధ్యక్షులు,బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారతదేశ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం కురువంకలోని కురుబ సంఘం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 10 రాష్ట్రాల నుండి కురుబ,కురుమ,కురువ కుల పెద్దలు,నాయకులు,ప్రముఖులు ఈ వేడుకలకు విచ్చేయుచున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ లోనే గొప్పగా జరుగు ఈ జయంతి వేడుకులను రాష్ట్రం నలుమూలల నుండి కురుబ,కురుమ,కురువ కుల బాంధవులుతరలివచ్చివిజయవంతంచేయాలని కోరారు.గత ఏడాది కురబలకోట మండలం,కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు భక్త కనకదాసు జయంతి వేడుకలను దిగ్విజయంగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అదే స్పూర్తితోఏడాదికనకదాసజయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కప్పల రాజన్న,శ్రీనివాసులు,గుడి రామాంజులు,రెడ్డెప్ప,నాగరాజు పాల్గొన్నారు.

## తెలుగు యువత నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నియామకం



**కడప మేజర్‌న్యూస్ :** తెలుగు యువత నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కోటి పాటి ప్రసాద్ రెడ్డి, ఫజల్‌ల ను నియ మిస్తూ కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి ఉత్తర వులు జారి చేశారు. ఆదివారం ద్వారకా నగర్ లోని ఆమె కార్యాల యంలో వీరికి నియామక పత్రాలు అందిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువత చక్కగాపని చేసేటిడిపిని అధికారంలోకితీసుకొచ్చేలాకృషి చేయాలని సూచిం చారు. తన నియామకానికి కృషిచేసిన మాధవి రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లకి కోటిపాటి ప్రసాద్ రెడ్డి, ఫజల్ కృతజ్ఞతలు తెలిపారు.

## వికసిత భారత సంకల్పయాత్ర విజయవంతం




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా ప్రజలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేయు కార్యక్రమం లో భాగంగా ఆదివారంజమ్మలమడుగునియోజవర్గం పెద్దముడియం మండలం లోని పెద్దపసుపల గ్రామం కు చేరుకున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర రథం.ఈ కార్యక్రమం లోప్రభుత్వం తరుపున ,వెలుగు ఏపీవో వెంకట సుబ్బయ్య,హెల్త్‌డాక్టర్,హౌసింగ్‌సుబ్బారాయుడు ఉమామహేశ్వరీ ఈవోఆర్‌డి విజయభారతీ అలాగేమాజీమంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ సి ఆదినారాయణ రెడ్డి , శ్రీ చదిపిరాళ్ల శివ నారాయణ రెడ్డి, ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ సి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య వంగళ సంజీవ రాయుడు మాజీ ఎంపిటిసి శేషరెడ్డి పల్లె సర్పంచ్ గురుశేఖరరెడ్డి పాలూరు సర్పంచ్‌మల్లీక రాయలసీమమైనారిటీ మోర్చా ఇంచార్జ్ మహమ్మద్ రఫి, కిసాన్ మోర్చా జిల్లాకోశాధికారిలక్ష్మీనారాయణ,బీజేవైఎంజిల్లాఉపాధ్యక్షులు బ్రాహ్మ నందరెడ్డి మహిళామోర్చాఉపాధ్యక్షురాలుమల్లేశ్వరి నాయకులు కార్యకర్తలు.పాల్గొన్నారు.

## ఘనంగా సండే సెమీ క్రిస్మస్ వేడుకలు



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ.పేతురు. పరిశుద్ధ.పౌలు (ఎస్.పి.జి) సి.ఎస్.ఐ. పట్టణ దేవాలయ ప్రాంగణంలో క్యారల్ క్యాండిల్ లైట్ ఆరాధనలు దేవునికి మహిమకరంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రెవరెండ్.కామనూరీ సంతోష్ ప్రసన్నరావ్ బాబు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక ద్వారా వెలుగు ఈ లోకానికి వచ్చింది అని,వెలుగు మంచిదని, మంచిని అందరూ పొందుకోవాలని బోధించిరి. యేసుక్రీస్తు కలిగియున్న ప్రణాళికను క్రైస్తవులు అందరూ యేసుక్రీస్తు ప్రణాళికను నెరవేర్చాలని తెలియజేస్తూ క్రిస్మస్ పండుగను జరుపుకోవాలన్నారు.పరిశుద్ధజీవితంజీవించాలి,మన ప్రవర్తనను సరిచేసుకోవాలన్నారు.క్యాంప్ ఫైర్ కార్యక్రమం నిర్వహించారు.వచ్చిన భక్తులందరికీ విందు ఏర్పాటు చేశారు. అనంతరం రెవరెండ్.సంతోష్ ప్రస న్నరావు బాబును ఘనంగా సన్మానించారు.చర్చి అభివృద్ధికి సహకరించిన పలువురిని సన్మానించారు.కార్యక్రమంలోరెవరెండ్.సంజయ మధు బాబు, రెవరెండ్. ఆశిష్ గాబ్రియేల్ బాబు,కమిటీ సభ్యులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## గండి క్షేత్రంలో అంగరంగ వైభవంగా హనుమత్ వ్రతం



**చక్రాయ పేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలం గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్ధానంలో ఆదివారం అంగరంగ వైభవంగా హనుమత్ వ్రతము నిర్వహించామని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి నేతృత్వంలో తిరుమల నుండి వచ్చిన ఆర్చక స్వాములు నేడు ఉదయం నుండి స్వామివారి సభా అనుజ్ఞ,పుణ్యాహవాచనం,హనుమత్ కలశ ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట (హెూమము) కంకణ ధారణ, హనుమత్ వ్రత కథలు,మహా పూర్ణాహుతి, హనుమత్ కలశ ఉద్వాసన,సంప్రోక్షణ తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భక్తులకు కంకణ ధారణ అనంతరం తీర్థప్రసాదవినియోగం జరిగిందన్నారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగాకమలాపురం శాసన సభ్యులు శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి , పంచాయితీ రాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ బాలూ నాయక్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు



## మహాసభలు విజయవంతం చేయండి

**వేంపల్లె మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రొద్దుటూరులో జనవరి 7,8 తేదిల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని వేంపల్లె భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బి.రామంజనేయులు, ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజీ పిలుపునిచ్చారు. ఆదివారం స్ధానిక జడ్పీ హైస్కూల్ వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్మికుల ఐక్యత, సమస్యలు, వాటి పరిష్కారంతదితరఅంశాలపై మహాసభలు జరగనున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో దస్తగిరి, నాగేశ్వరరావు, సిద్దయ్య, చలపతి, అబ్దుల్ మాలిక్, నాగేంద్ర, చిన్నోడు, అంజీ, రమణ, బాబు, వల్లి, బాలగంగులు పాల్గొన్నారు.



### అవధానుల స్వీయానుభవాలు, కవిసమ్మేళనాలతో

## ఘనంగా ముగిసిన వైయస్సార్ జిల్లా రచయితల సంఘం మహాసభలు





**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప పట్టణంలోని జిల్లా పరిషత్ సభాభవనం లో ఏర్పాటు చేసిన రెండురోజుల మహాసభల్లో భాగంగా రెండోరోజు ఆదివారం సదస్సులు, అవధానుల స్వీయానుభవాలు, కవిసమ్మేళనాలతో ఘనంగా ముగిశాయి. ఉదయం కార్యక్రమంలో డా భూతపురి సుబ్రహ్మణ్య శర్మ సభావేదికపై జరిగిన సదస్సుకు ప్రముఖ కథారచయిత డా కొమ్మిశెట్టి మోహన్ అధ్యక్షత వహించగా ప్రముఖ కథారచయిత దాదాహయాత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైయస్సార్ జిల్లా ఆధునిక పద్యకవిత్వం అనే అంశంపై డా నరాల రామారెడ్డి, వైయస్సార్ జిల్లా అవధానులు అనే అంశంపై ఆము దాల మురళి, వైయస్సార్ జిల్లా పత్రికా రంగం అనే అంశంపై డా తుమ్మలూరు సురేష్ బాబు, వైయస్సార్ జిల్లా సాహిత్య విమర్శ అనే అంశంపై డా ఎన్. విజయ భాస్కర్ పత్రసమర్పణ చేశారు. ఆ తర్వాత శశిశ్రీ సభావేదికపై జరిగిన సదస్సుకు ప్రముఖ కథారచయిత డా వేంపల్లి షరీఫ్ అధ్యక్షత వహించగా ప్రముఖ కవి ఎ.సి. దస్తగిరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైయస్సార్ జిల్లా జానపద సాహిత్యం అనే అంశంపై ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి, వైయస్సార్ జిల్లా నాటక సాహిత్యం అనే అంశంపై డా? కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, వైయస్సార్ జిల్లా ముస్లింవాద సాహిత్యం అనే అంశంపై డా తవ్వా వెంకటయ్య, వైయస్సార్ జిల్లా సాహిత్య దళిత సాహిత్యం అనే అంశంపైడాకోడూరు స్వతంత్రబాబు పత్రసమర్పణ చేశారు. మధ్యాహ్నం జరిగిన డా?సి.వి.సుబ్బన్న సభావేదికపై అవధానుల స్వీయానుభవాలు సదస్సుకు వైయస్సార్ జిల్లా రచయి తల సంఘం ఉపాధ్యక్షులు డా గానుగపెంట హనుమంతరావు అధ్యక్షత వహించగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి. కె. చదువులబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డానరాల రామారెడ్డి, డా మేడ సానిమోహన్, ఆముదాల మురళి, లోకా జగన్నాథ శాస్త్రి తమ స్వీయానుభవాలను పంచుకున్నారు. సాయం త్రం రాచమల్లు రామచంద్రారెడ్డి సభావేదికపై జరిగిన కవిసమ్మేళనానికి వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కవులు కవితాగానం చేశారు. డా మల్లెమాల వేణుగోపాల రెడ్డి సభావేదికపై జరిగిన ముగింపు సమావేశానికి వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని అధ్యక్షత వహిం చగా ముఖ్య అతిథిగా ప్రముఖ ఆడిటర్ లయన్ పి.ఖాసింఖాన్ పాల్గొన్నారు. వైయస్సా ర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి సమాపన ప్రసంగం చేశారు.

## గ్రేస్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు వితరణ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్ధానిక పురపాలక పరిధిలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని ఆదివారం గ్రేస్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్ రెండవ పోలీస్ స్టేషన్ దగ్గరలో మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు విజయమ్మ ఆల్బర్ట్ సహకారంతో 250 మంది పేద మహిళలకు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి చేతుల మీదుగా వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం సురేష్, విజయ సారథి, వైసిపి నాయకులు, క్రైస్తవ సోదరులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో పేపర్ బొమ్మల తయారీపై శిక్షణ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని గ్రంథాలయానికి ఆదివారం హాజరైన విద్యార్థులకు కొండా ప్రసాద్ రెడ్డి పేపర్ తో బొమ్మల తయారీ పై శిక్షణ ఇచ్చారు. సెలవు రోజులలో విద్యార్థులను గ్రంథాలయానికి రప్పించేందుకు లైబ్రరియన్ అఫ్రిది, ఉపాధ్యాయులు దాదాపీర్, ఖాసీంవల్లి గత కొన్ని నెలలుగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గ్రంథాలయానికి హాజరైన విద్యార్థులకు పేపర్ తో వివిధ రకాల బొమ్మలు తయారు చేయడంపై సీనియర్ సిటిజెన్ కొండా ప్రసాద్ రెడ్డి శిక్షణలో విద్యార్థులు వివిధ రకాల పేపర్ బొమ్మలు తయారు చేశారు. . ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనితమకునచ్చినబొమ్మలుతయారుచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు బాలయ్య, షరీఫ్, ఖదీర్, అయిమన్, యస్విత పాల్గొన్నారు.

## మానవత సేవలు అందించేందుకు కృషి

– ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు సి.బాలాజీ – ప్రముఖ డాక్టర్ మోహన్ డయాబిటీస్ స్పెషలిస్ట్ సెంటర్ ద్వారా ఉచిత శిబిరం



**వేంపల్లె మేజర్ న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు సి.బాలాజీలు అన్నారు. ఆదివారం స్ధానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ప్రముఖ డాక్టర్ మోహన్ డయాబిటీస్ స్పెషలిస్ట్ సెంటర్ ద్వారా వివిధ రకాల మధుమేహ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటైనప్పటి నుంచి ఎంతో మంది అభాగ్యులకు, అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు, నిరాశ్రయులకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రముఖ వైద్య నిపుణులు, పేరుగాంచిన కార్పొరేట్ హాస్పిటల్ ల ద్వారా పేద, సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ మోహన్ డయాబిటీస్ స్పెషలిస్ట్ సెంటర్ ద్వారా నేడు మధుమేహ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. అందుకు సహాయ సహకారాలు అందించిన వారికి మానవత తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో వారికి మెమోంటో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ డయాబిటీస్ స్పెషలిస్ట్ సెంటర్ మేనేజర్ సుధీర్, వైద్య సిబ్బంది కార్తీక్, శివ, రమేష్, బలరాం, శాంతి, ప్రియాంక, రిజ్వాన్,మానవతడైరెక్టర్లు డాక్టర్ రంగయ్య, డాక్టర్ రాజారాం, కోశాధికారి శ్రావణ్ కుమార్, సభ్యులు డాక్టర్ అరుణ్ రాజు, గోపి, ధనుంజయరెడ్డి, ఉపాధ్యాయ బృందం షర్మిల, రమాదేవి, పద్మావతి, ప్రియ, నాగసుబ్బారెడ్డి, పిఇటి చంద్రశేఖర్, విద్యార్థి వాలంటీర్లు లత, ఇందు, వర్షిత, ఉషారాణి, వనిత, హరిత, శృతి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అవసరం ఈశ్వరరెడ్డి అక్షరం

## – వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్




**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** సమాజ అవసరాలపై కలం కదిపి ప్రజల వైపు నిలబడే రచయిత ఆచార్య ఈశ్వరరెడ్డి అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ అన్నారు. సూర్య నారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి రచించిన 'నాలో నువ్వు (కవిత్వం)', 'సాహిత్యంలో సమాజం (విమర్శ)' పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం స్థానిక సి.పి.బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వ హించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ రచయిత ఈశ్వరరెడ్డిలో క్రమశిక్షణ, కష్టపడేతత్వం కనిపిస్తుం దన్నారు. 'నాలోనువ్వు' పుస్తకం కొంత చదివానని దాని పరమార్థం తెలిసిందన్నారు. ఇతరుల స్వేచ్ఛ కు భంగం కలగకుండా రచనలు చేస్తారన్నారు. భావితరాలకు ఉపయుక్తం ఇవాళ విడుదల చేసిన పుస్తకాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాశ్చ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లుఅధ్యక్షోపన్యాసం చేస్తూ ఆచార్య ఈశ్వరరెడ్డి లోతైన అధ్యయనం చేయగల గొప్ప రచయిత అన్నారు. కేవలం అధ్యాపకులుగా మాత్రమే సమాజాన్ని చదివిన వ్యక్తి అన్నా రు. సమాజ శ్రేయస్సు కోసం ఈయన రచనలు సాగిస్తున్నారన్నారు. అలానే కవిత్వాన్ని కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ఆత్మీయ అతిథి ఇంటాక్ కడప చాప్టర్ లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ రచయితను అభినందిస్తూ పదివేల విలువ చేసే పుస్తకాలు తాను కొనుగోలు చేసి పంపిణీ చేస్తామన్నారు. గ్రంథాలయాలకు పుస్త కాలు అందుబాటులో ఉండేలా చూడాల న్నారు. అభ్యుదయ రచయితల సంఘం గౌరవ అధ్యక్షురాలు డా. పి. సంజీవమ్మ మాట్లాడుతూ ఈశ్వర్ కన్నీటి సీమ నుంచి నేటి 'నాలో నువ్వు' పుస్తకాల వరకు ఆయన అక్షరాలు సమజ ప్రయో జనాల దిశగా కదులుతాయన్నారు. అందరిని చదివింప చేస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య 'నాలోనీవు' పుస్తక పరిచయం చేస్తూ నూతనమైన పదబంధాలతో కవిత్వాన్ని సృష్టిస్తున్న ఈశ్వరరెడ్డి గతతరానికి భవిష్యత్తుత రానికి వర్తమాన వారధిలా పనిచేస్తున్నారు. సమాజాన్ని అన్ని పార్శ్వాలలో అక్షరీకరించి చరిత్రగా నిక్షిప్తం చేస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార్గ్రహితడా. వెంప ల్లె షరీఫ్ ' సాహిత్యంలో సమాజం ' పుస్త కాన్ని పరిచయం చేస్తూ ఎలాంటి భావజాలాలకులోనుకాకుండాసాహిత్యాన్ని సాహిత్యంలాచూసేశాస్త్రీయదృష్టికల వ్యాసకర్త ఈశ్వరరెడ్డిఅన్నారు.స్వతహాగాసృజనకారుడు కావడం వల్ల కవులు, రచయితల రచనలను వాటిలోని సామాజిక అంశాలను వెలికితీసి సులువుగా విశ్లేషించ కలిగారు. వ్యాస నిర్మాణం ఎలా ఉంటఎందో తెలు సుకోవడానికి సాహిత్య పరిశోధక విద్యార్థులకు ఇదొక కరదీపిక అన్నారు. రచయి త ఆచార్య ఈశ్వరరెడ్డి స్పందిస్తూ జనం మనసుల్లో మెదిలేవే నా అక్షరాలన్నారు. ప్రతి వాక్యం చైతన్యం నింపేలాఉండాలనితపిస్తాననిచెప్పారు. ఈ కార్యక్రమంలోబ్రౌన్‌భాష పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసారెడ్డి, సాహితీవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవగా గుర్తించాలి

## – మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

## – ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ మానవ సేవే మాధవ సేవగా గుర్తించాలని అల్ అమీన్ సొసైటీ వ్యవస్థాపకులు, మాజీ జడ్పీటీసీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక బాషా హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిస్ట్ డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అలాగే ప్రజల నుంచి మంచి ఆదరణ, విశేష స్పందన లభించింది. అనంతరం డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ సేవాభావం, మంచి హృదయం, దైనందిన జీవితం, తదితర లాంటతో మంచి సమాజాన్ని నిర్మించేందుకు దోహద పడుతుందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా తమ అల్ అమీన్ సొసైటీ ద్వారా వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ప్రజలసహకారంకూడాఎంతో ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వైద్యం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాబా షరీఫ్, స్పెషలిస్ట్ డాక్టర్లు క్రిష్ణకార్తీక్ రెడ్డి, దినేష్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, విద్యా వాలంటీర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా దివ్యాంగులకు త్రిచక్ర మోటారు వాహనాలు పంపిణీ

## కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు 50 లక్షలు విలువచేసే త్రీ వీలర్ స్కూటీలు పంపిణీ





**పులివెందుల మేజర్‌న్యూస్ :** రెండుకాళ్లు పని చేయని పూర్తిస్థాయి వికలాంగులకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సహకారంతో 50లక్షల రూపాయలకు పైగా విలువచేసే త్రీవీలర్ స్కూటీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటనలో కడప కలెక్టరేట్ లో పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలమేరకు ప్రభుత్వం గతంలో కొంతమందికి త్రీ వీలర్ స్కూటీలను అర్హతల ప్రకారం పంపిణీ చేయడం జరిగింది. ఆతర్వాత కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి గ్రామాల పర్యటనలో అక్కడక్కడ తీవ్రవైకల్యంతో బాధపడుతూ, కొన్ని నియమ నిబంధనల ప్రకారం స్కూటీకి అర్హతలేనివారు పడుతున్న బాధలను గమనిం చిన ఎంపీ, వారి దీనస్థితిని చూసి చలించిపోయి, తనసొంత నిధులేగాక, తాను ప్రత్యేకంగా చొరవచూపి, మౌర్య టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సంస్థ సహకారంతో 50 లక్షల పైగా విలువచేసే 50 త్రీవీలర్ స్కూటీలను కొనుగోలు చేసి కడప కలెక్టరేట్ నూతన భవనాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా తీవ్రవైకల్యం గల దివ్యాంగులకు వాహనాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దివ్యాంగులకు చేయూతని చ్చేందుకు ముందుకు వచ్చిన మౌర్య టెక్ కంపెనీ ప్రతినిధులు అనిల్, సునీల్ కుమార్ తదితరులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి, దివ్యాంగులు పడుతున్న బాధలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 10 చొప్పున పులివెందుల, ముఖ్యమంత్రి నియోజకవర్గానికి 100 చొప్పున త్రీ వీలర్ స్కూటీలను మంజూరు చేసేం దుకు శాయశక్తులా కృషిచేసిన ఏపీ దివ్యాం గులు నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డిని ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేకంగా అభినందిస్తూ, దివ్యాంగుల స్ఫూర్తిప్రదాత అయిన ఆయనతో కలిసి పచ్చజెండా ఊపి త్రీవీలర్ స్కూటీ లను ప్రారంభించారు. జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కోసం చొరవచూపి , మానవతా హృదయంతో నడవలేని దివ్యాంగులకు చేయూత నిచ్చిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పెద్దమ నసుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతు న్నట్టు దివ్యాంగులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీసీఎంఅంజాద్‌భాష, మేయర్ సురేష్ బాబు, కడప జిల్లాకలెక్టర్ విజయరామరాజు, ఆర్డీవో, వికలాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ , వికలాంగుల నెట్ వర్క్ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు చీరలు,దుప్పట్లు పంపిణీ

**జమ్మలమడుగు అర్బన్: మేజర్ న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలోని పీపుల్ రిసోర్స్ ఎంపవర్మెంట్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పేదలకు అనాథలకు చీరలను బెడ్ షీట్లను సంస్థ చైర్మన్ గడికోట రత్నం కార్యదర్శి నూతలపాటి జ్ఞాన సుందరమ్మ లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు గడికోట రత్నం మాట్లాడుతూ పేదలను అనాథలను ఆదరించి వారికి సేవ చేయటం ఆనందంగా ఉందన్నారు క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పట్టణంలోని పేద మహిళలకు చీరలను పురుషులకు బెడ్ షీట్లను పంపిణీ చేయడం సేవా కార్యక్రమాలలో భాగమన్నారు. అనంతరం సంస్థ కార్యదర్శి నూతలపాటి జ్ఞాన సుందరమ్మ మాట్లాడుతూ గడచిన 13 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలలో ఉన్నామన్నారు రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, వంశి మధుకర్, మధురిమ, విష్ణు పేదలు పాల్గొన్నారు



# జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఆపడం ఎవరి సాధ్యం కాదు

## – సంక్షేమ పథకాలతోనే 2024లో ఘన విజయం సాధిస్తారు

## – వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రసూలు జె సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ లు ప్రశాంతి కిషోర్ లాంటి వారితో కాక ఎంత మందితో సర్వే చేయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఎవరో ఆపలేరని వైఎస్ఆర్సిపి జిల్లాప్రధానకార్యదర్శిరసూల.జెసి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి అన్నారు. ఆదివారం వారుదూదేకుల సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు ప్రజల నాడిని ముందే గమనించి ఇచ్చినపథకాల కంటే ఇంకా ప్రజలకు అవసరమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిసి పోటీ చేసిన విడివిడిగా పోటీ చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎదిరించే ఎదిరించే దమ్ము ధైర్యం వరకు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీకి డిపాజిట్లుకూడారాలేదన్నారు.రాష్ట్రముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాన్నారు ఆయన పథకాల ద్వారానే 2024 ఎన్నికల్లో మళ్ళీ విజయంసాధిస్తారన్నారుప్రశాంత్‌కిషోర్ లాంటి ఎంతోమంది మేధావులతో సర్వే చేయించిన ఆంధ్రప్రదేశ్లో 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు.



# స్ట్రెంగ్త్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిపులో మదనపల్లె క్రీడాకారుల ప్రతిభ

## ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే నవాజ్ బాషా

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాజధాని, హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం నందు డిసెంబర్ 18 నుండి 21వరకు జరిగిన 10వ వరల్డ్ స్ట్రెంగ్త్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో ఇండియా తరపున పాల్గొన్న అన్నమయ్య జిల్లా,మదనపల్లి క్రీడాకారులు సత్తా చాటారు.ఈ పోటీలలో పాల్గొన్న జంగాల నందిని (7వ వార్డు సచివాలయం మహిళా పోలీస్),మిట్స్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ముడే సాయినాథ్ నాయక్,వశిష్ఠ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న టి.వి.కళ్యాణ్ రామ్ పథకాలు సాధించి సత్తా చాటారు.వీరిలో నందిని సాయినాథ్ నాయక్‌చెరోరెండు సిల్వర్ మెడల్స్ ఇండియా తరపున ఆడి సాధించారు.మెడల్స్ సాధించిన క్రీడా కారులను, ఇందుకు సహకరించిన కోచ్ మాస్టర్ బి. కుమార్‌ను మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లికి చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో సత్తాచాటడం ద్వారా వచ్చే నెలలో డెహ్రాడూన్ లో జరిగే ఆసియన్ ఛాంపియన్ షిప్ పోటీలకువీరు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఆసియన్ ఛాంపియన్ షిప్ పోటీలలో వీరు మరిన్ని పథకాలుసాధించిదేశప్రతిష్టను పెంచాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యేతోపాటు9వవార్డుకౌన్సిలర్ పాల్ చంద్ర శేఖర్ పట్టణ ప్రజలు క్రీడాకారులను అభినందించారు.



## ఎన్నికల రాకముందే

# నేనే ముఖ్యమంత్రి అని భ్రమపడుతున్న చంద్రబాబు -ఎంపీ మిథున్ రెడ్డి ఎద్దేవా



**పీలేరు మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ సభలకు వస్తున్న జనులను చూసి చంద్రబాబు నాయుడు ఇప్పుడే ముఖ్యమంత్రి అయినట్లు బ్రహ్మ పడుతున్నారని వారి సభలకు వచ్చిన వారందరూ జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారేనని ఎంపీ మిథున్ రెడ్డి ఎద్దేవా చేశారు. పీలేరు మదనపల్లి రోడ్డు లోని పారిశ్రామిక సమీపంలోని నాలుగో విడత ఆదివారం ఇంటి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో పేదవారి భూములను ఉచితంగా బలవంతంగా తీసుకున్నారని ఆ స్థలాలలో పేదవారికి పట్టాలు ఇవ్వడానికి జన్మభూమి కమిటీ సభ్యులను ఆశ్రయించిన వారు లబ్ధిదారులుఅడిగినంత సొమ్ము చెల్లించారని ఆయన తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డీకేటి భూములు ఉన్న రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు చెప్పున ఇచ్చి భూములను తీసుకొని పేదలకు ఉచితంగా పట్టాలి ఇవ్వడమే కాకుండా ఇండ్ల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేశారని. గత పాలకులుపీలేరు అభివృద్ధిని మరిచారని జగనన్న పాలనలో పీలేరు మండలంలో 12 వేల స్థలాలతో పాటు నిధులు కూడా మంజూరు చేస్తున్నారని. ప్రస్తుతం నాలుగు రోడ్ల పనులు జరుగుతున్నాయని. పీలేరులో 23 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి వాల్మీకిపురంలో 15 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రి ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యాయని. వీటిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభిస్తామని ఆయన లో జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. శాసనసభ్యుడ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ

టిడిపి అధికారాల్లోకి వస్తే జన్మభూమి కమిటీ నాయకులు రెచ్చిపోతారని వాలంటరీల వ్యవస్థ రైతు భరోసా కేంద్రాలు సచివాలయాలను రద్దు చేస్తారని ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు జివి శ్రీనాథ్ రెడ్డి, మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ షేక్ జినత్ షఫీ, ఎంపీపీ సతీష్ రెడ్డి వైస్ ఎంపీపీ ఎన్వి చలపతి, ఏఎంసీ చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు దండు జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్ ఎల్ వి సంజీవి, మాజీ సర్పంచ్ హుమాయున్, వైయస్సార్ పార్టీ యువ నాయకులు జావిద్, కేశవర్ధన్, అధికారులు జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ ఖాన్ , ఎమ్మార్వో ధనుంజయలు, ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, డిటి సుబ్రహ్మణ్యం ఆర్ ఐ చాణిక్య, విఆర్ఓ ఎర్రయ్య, విఆర్ఓ శిల్పా, విఆర్ఓ కవిత, పీలేరు కలకడ ఎస్సైలు మోహన్ రెడ్డి నరసింహుడు, భద్రత ఏర్పాట్లు చేశారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పేదలందరికీ ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదే: ఎంపీ మిథున్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** తన పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదేనని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు మండలంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 3300 ఇళ్ల పట్టాలను ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన తర్వాత ఏ ప్రభుత్వము ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టలేదని, జగనన్న వచ్చిన తర్వాతనే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు విద్యా వైద్య సేవలు అందించబడతాయన్నారు. ఇళ్ల పట్టాలు అందిన వారు తమ ఆస్తిని అమ్ముకోకుండా తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చామని, పేదలందరూ ఇల్లు కట్టుకొని సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా పీలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, దీనంతటికీ కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు తాసిల్దార్ ధనుంజయ్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఒంటె వాహనంపై సంజీవరాయ స్వామి

**రాజుపాళెం మేజర్ న్యూస్:** త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల పుణ్యక్షేత్రంలో ఆదివారం హనుమత్ వ్రతం సందర్భంగా శ్రీ సంజీవరాయ స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సదుర ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. హనుమత్ వ్రతం సందర్భంగా పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, హెూమం ,తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ వ్రతాన్ని పురస్కరించుకొని రాత్రి ఒంటె వాహనంపై శ్రీ సంజీవ రాయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కూర్చుండబెట్టి ప్రత్యేక పూజలు అనంతరం తప్పెట్లు మేళతాళాల మధ్య గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు భజన సంకీర్తనలు చేస్తూ స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఎత్తయిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని రోడ్డు పక్కన ప్రతిష్టించారు ఈ ప్రతిష్ట కార్యక్రమం వేడుకగా నిర్వహించారు ఇక్కడ కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి, గంగా పార్వతీ సమేత శ్రీ భీమిలింగేశ్వర స్వామి, వరసిద్ధి వినాయక స్వామి, వీరభద్ర స్వామి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి ఉభయ తెలుగు రాష్ట్రాల తాళ భజన పోటీలు ప్రారంభం అయ్యాయి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి, ఈవో బి.వి. నరసయ్య మండల వైసీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి, సర్పంచ్ రాధ ,దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు



## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** బాషా అథ్లెటిక్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 24వ తేదీ ఆదివారం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో 14, 16 సంవత్సరముల లోపు బాల బాలికలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 300 మంది క్రీడాకారులలు పాల్గొన్నారు. ఇందులో 14 సంవత్సరముల బాల బాలికలకు 60, 600 మీటర్ల, హై జంప్, బ్రాడ్ జంప్, కిడ్స్ జావెలిన్ 16 సంవత్సరాల బాల బాలికలకు 60, 600 మీటర్ల, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్ క్రీడాంశాలు నిర్వహించబడ్డాయి ఇందులో గెలుపొందిన వారందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ క్రీడలలో అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఎం శ్రీలత రెడ్డి జడ్పీ హైస్కూల్ గర్ల్స్ కడప, వి వీర భవ్యసా రెడ్డి, జీవనజ్యోతి హై స్కూల్ పొద్దుటూరు, ఎన్ శశికళ జెడ్ పి హై స్కూల్ తాలమాపురం, టీ కౌశిక నారాయణ హై స్కూల్ బద్వేల్, యన్ సాయి కుష్ పేస్ వేదాస్ హై స్కూల్, కడప, టీ శ్రీనివాస్ వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ కడప, బి తేజేశ్వర్ రెడ్డి వేదాస్ హై స్కూల్ కడప, ఎస్ గురుదేవా రమణ మహర్షి హై స్కూల్ ప్రొద్దుటూరు, బి సాయి కడప. వీరిని కడప జిల్లా తరపున 24-02-2024 వ తేదీ గుజరాత్ లో జరగబోయే నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొంటారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు పీ వెంకటసుబ్బయ్య, లక్ష్మి, అంకారావు, శ్రీనివాసులు, ఓబయ్య, ప్రణవి, నాగేశ్వరరావు, రామాంజి, అనిల్, ఖాదర్ రెడ్డి మరియు సీనియర్ క్రీడాకారులు రఫీ, రబ్బాని సహకరించారని వారందరికీ నిర్వాహకులు ఆహ్మర్ భాష, భాషఅథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.





# దేశాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకల చెరువు మండలంలోని వేపూరి కోటలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ జాయింట్ కన్వీ నర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశాన్ని అగ్రగామి గా నిలపాలన్నదే ప్రధాన మంత్రి న రేంద్ర మోదీ లక్ష్యమని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా చెప్పుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మంగరాజు, మండల అధ్యక్షుడు పివి జయరాం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భయ్యా రెడ్డి, నారాయణ, మునీంద్ర, మనోహర్ గౌడ్, స్థానిక సర్పంచ్ సునీత సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి

- యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుర్లు ఆనంద యాదవ్ స్పష్టం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తుర్లు ఆనంద యాదవ్ ప్రకటించారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథంతో కుల గణన చేయాలని అప్పుడే బీసీ,ఎస్సీ,ఎస్టీలకు సమన్యాయం జరుగుతుందన్నారు.తాను ఎంపీగా గెలిస్తే ప్రతి నియోజకవర్గంలోనూ నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.మదనపల్లె పట్టణాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని,అంగన్వాడి వర్కర్లు మరియు హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వారి సమస్యలపై ప్రత్యక్ష పోరాటానికి వెనకాడబోమని స్పష్టం చేశారు.తాను కుల,మత,ప్రాంతీయ భేదాలు,పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుపోతానని వెల్లడించారు.మదనపల్లె చేనేత పరిశ్రమకు జాతీయస్థాయి గుర్తింపు కోసం రాజీలేని పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు వైద్య భీమాను తీసుకువస్తానని పేర్కొన్నారు.రాజంపేట పార్లమెంట్ పరిధిలో దోపిడీదారులపై తిరుగుబాటు అభ్యర్థిగా తాను ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలుస్తున్నానని చెప్పారు.గత 20 సంవత్సరాలుగా న్యాయవాదిగా సేవలందిస్తూన్నానన్నారు.ఎంపీగా గెలిస్తే తనకొచ్చే జీతం సైతం ప్రజాసేవకే ఖర్చు చేస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మజ్జిగ గోపాల్ యాదవ్,ధన,మహేష్,రెడ్డి భాస్కర్,క్రాంతి కుమార్,శ్రీకాంత్,రెడ్డి ప్రసాద్,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణాకి యాభైవేల రూపాయలు ఆర్థిక సహాయం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** ఈరోజు కడప నగరంలోని అగాడి వీధిలో నూతనంగా మధరస మరియు మసీద్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వి ఎస్ అమీర్ బాబు గారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ పిల్లలందరూ చదువులో వెనుకబడి ఉన్నారు. ముఖ్యంగా నిరక్షరస్యత ఎక్కువగా ఉండాది కాబట్టి ఈ మధురాస ను ఎక్కువగా పేద ప్రజలు నివసించే ప్రాంతంలో నిర్మించడం జరుగుతుంది కాబట్టి దీనిని అందరూ కలిసి సద్వినియోగం చేసుకొని ముస్లిం మైనార్టీ పిల్లలందరూ బాగా చదివి ఉన్నతమైన స్థాయిలో ఎదరాలని చెప్పి కోరడం జరిగింది. ఈ మసీద్ మరియు మద్రాస నిర్మాణం కొరకు వి ఎస్ అమీర్ బాబు గారు 50000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది ఈ విషయంపై ముస్లిం మైనార్టీ సోదరులు, మతపెద్దలు, హిమాములు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు అందరూ కలిసి ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. అలాగే కడప నగరంలోని ముస్లిం మైనార్టీలు అందరూ కలిసి ఈ మదరాస మరియు మసీద్ నిర్మాణం కొరకు తమ వంతు సహాయం చేయాలని చెప్పి కోరడం జరిగినది..

## వైసీపీ కి వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** కరెంటు చార్జీలు బస్సు చార్జీలను పెంచి ప్రజలపై భారం మోపిన ముఖ్యమంత్రి జగన్ కు వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు కొండారెడ్డి పిలుపునిచ్చారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 40వరోజు ఆదివారం సోములవారిపల్లె 1వవార్డులో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సాంబశివుడు, బడుగు శివ, పిల్లకట్టుల వెంకటేశు, పామిడి సురేంద్ర, రామకృష్ణ, దాసరి వెంకటరాము, తాటి వరదరాజులు, పామిడి మహేష్, బాలమునయ్య, మురబోయిన రామాంజనేయులు, వెంకటసుబ్బయ్య, పిట్టా సుబ్బయ్య, గూటం అన్నయ్య, చిన్నసుబ్బయ్య, వెంకటకృష్ణ, రవి, బత్తల చంద్రమోహన్, పొందావుల శ్రీనివాసులు, ఇల్లూరి రమణ, ఇల్లూరి బాలాజీ, అశోక్, తాటి సురేంద్ర, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి, నాయకులు మార్తల గురివిరెడ్డి, శెట్టిపల్లె భాస్కర్, బిబాబు, రాజుపాలెం శివారెడ్డి, దస్తగిరి, రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి, జిసిపుల్లయ్య, ప్రతాపరెడ్డి, భగతిసింగ్ కాలనీ శంకర్, గుండ్లూరు రమణ, వద్దిరెడ్డి రామామునిరెడ్డి, మార్తల శ్రీనివాసులరెడ్డి, పల్లేటి రాముడు, గూడా మల్లి, ఈశ్వరరెడ్డి, కేశేపల్లి నాగరాజు, వెంకటసుబ్బయ్య, నంగనూరుపల్లె రామకృష్ణ, వెంకటస్వామి, చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య, రిటైర్డ్ డిఇ శివారెడ్డి, నంద్యాల ముకుందరెడ్డి, గఫార్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం జగన్ ని కలిసిన వైసిపి మండల నాయకులు



**అట్లూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల కడప జిల్లాపర్యటనలో భాగంగా శనివారం బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వద్ద బద్వేల్ నెల్లూరు జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన సెంచురీ ప్యానెల్స్ పరిశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అట్లూరు మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అట్లూరు మండలంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మండల సమస్యలపై ఆరా తీయగా సోమశిల ముంపు గ్రామాలైన చింతవాళ్లపల్లె, ఆకు తోటపల్లి, ఈశ్వర్ బొట్లపల్లె గ్రామాల సమస్యల నష్టపరిహారం విషయమై వినతి పత్రం అందజేయగా ఆయా గ్రామాల సమస్యలపై సంబంధిత ఇరిగేషన్అధికారులకు డ్రాప్ నోటిఫికేషన్ డిక్లరేషన్ తదితర పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేయడంతో ముంపు వాసులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, వైసిపిమండలపార్టీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముడమాల బాలమునిరెడ్డి, మాజీజడ్పిటిసి రామకృష్ణారెడ్డి, స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, జిల్లా పశు సంవర్ధ శాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, బోవిల్ల లక్ష్మి నరసారెడ్డి, సిద్ధవటం.పెంచల్ రెడ్డి బద్వేల్ కౌన్సిలర్ దుద్దుకూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుజాతి ఖ్యాతిని కీర్తిని కొనియాడిన గొప్పయోధులు, విజయనగర సామ్రాజ్యదీశ్వరుడు,తుళువ వంశ ఆణిముత్యం,ఆంధ్ర భోజుడు,సాహితీ సమరాంగ సార్వభౌముడు హరిహర బుక్కరాయలు పేరు మీదనే ఏర్పడిన సత్యసాయి జిల్లా బుక్కపట్నం గ్రామ నడిబొడ్డున శ్రీకృష్ణ దేవరాయలు వారి కాంస్య విగ్రహప్రతిష్ఠ ఆవిష్కరణ మహోత్సవ వేడుక ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.కార్యక్రమం నిర్వాహకులు పేదరాశి సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత,మదనపల్లి జనసేన సీనియర్ నాయకులు హరిప్రసాద్ మరియు జనసైనికులు శేఖర్,విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగలా సాగిందని,ఈ బృహత్కర కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.ఈ సారి ఖచ్చితంగా రాజ్యాధికారం సాధించే దిశగా బలిజలు పని చేయాలని రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన బలిజ నాయకులు ముక్త కంఠంతో తీర్మానించారన్నారు.ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన స్టేట్ సెక్రటరీ ఆమంచి స్వాములుని,దాసరి రాముని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## క్రిస్మస్ కు ముస్తాబైన చర్చిలు



**జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్:**పట్టణంలోని చర్చిలు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని విద్యుత్ కాంతులతో ముస్తాబయ్యాయి. పట్టణంలోని రోమన్ క్యాథలిక్ చర్చి లో ఏర్పాటు చేసిన బాల యేసు పుట్టుక పశువుల పాక అందంగా ముస్తాబు చేశారు పట్టణంలోని సీఎస్ఐ ,ఎస్పీజీ చర్చిల తో పాటు మందిరాలు విద్యుత్ దీపాలతో వెలుగొందుతున్నాయి ఈ సందర్భంగా స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని రోమన్ క్యాథలిక్ చర్చిలో ఆదివారం రాత్రి 11:30 గంటల నుండి రెండు గంటల వరకు ప్రత్యేక అర్ధరాత్రి ప్రార్థనలను నిర్వహించనున్నట్లు చర్చి ఫాదర్ రెవరెండ్ బడుగు శాంసన్ తెలిపారు ఈ ప్రార్థనలో క్రైస్తవ భక్తులు విరివిగా పాల్గొననున్నారు.

## జోన్ 4 గురుకుల పాఠశాల క్రీడలలో సత్తా చాటిన పోరుమామిళ్ల విద్యార్థులు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** రేణిగుంట గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన జోన్ 4 క్రీడలలో పోరుమామిళ్ల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు చెస్ క్రీడ నందు అజయ్ నాయక్ ప్రథమ బహుమతి, వెంకటేష్ తృతీయ బహుమతి సాధించారు. అలాగే పరుగు పందెం 200 మీటర్లు 400 మీటర్లలో అజయ్ నాయక్ తృతీయ బహుమతి సాధించాడు. ఈ బహుమతులను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. బహుమతులు సాధించి న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ చెన్న కృష్ణయ్య, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు , పి ఈ టి అనిల్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించడం జరిగింది.



## ఘనంగా 95 సంవత్సరాల నాటి భానుమతి గ్రంథావిష్కరణ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం మదనపల్లె పట్టణంలోని జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల సెంట్రల్ హాల్ నందు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1928వ సంవత్సరంలో లిఖించబడి అప్పటి మదనపల్లె బ్రిటానియా ముద్రణశాలలో 1930లో ముద్రింపబడి ఉన్న 'భానుమతి' నవల యొక్క పునర్ ముద్రణ గ్రంథము హంస వర్ధిని గారి చేతుల మీదుగా ఆవిష్కరింపబడింది.మదనపల్లి పెట్టణానికిక చెందిన స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త,అభ్యుదయవాది గాంధేయ వాది,హాకీ ప్లేయర్,దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రముఖులలో ఒకరు,రచయిత అయిన ఎం.వి.పాపన్న గుప్తా ఆనాటి చిత్తూరు జిల్లా తొలి తరం రచయితలలో ముఖ్యులు.వారు పద్యాలు,వ్యాసాలు,కథలతో పాటు 1928లో భానుమతి నవలను రచించి ఉన్నారు. కవులు,రచయితలు,సాహిత్య అభిమానులు పాల్గొన్న ఈ సభ కొడవటి ప్రభాకర్ వందన సమర్పణతో ముగిసింది.

## చీరల పంపిణీ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని కొమ్మివారిపల్లి అరుంధతి వాడ లో టిడిపి నేత గంటా నరహరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చీరలు పంపిణీ, జరిగింది ఈ కార్యక్రమం లో రాజంపేట మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్యనాయుడు, యన్ ఆర్ ఐ కువైట్ ప్రధాన కార్యదర్శి మల్లిమారోతు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు ఈ సందర్బంగా మాట్లాడుతూ గంటా నరహరి చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల మహిళలు, గ్రామస్తులు భవిష్యత్తుకు గ్యారెంటీ పాపులేట్స్ తో చీరలు పంపిణీ లాంటి కార్యక్రమాలు ద్వారా టీడీపీ పార్టీకి మా మరింత ఆదరణ లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమం , మారుతి, మహేష్, సిసింద్రీ, కార్తీక్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది, అరుంధతివాడ టిడిపి నాయకులు సిద్దారపు రామ్ మోహన్, సిద్దారపు శంకరయ్య, కార్తీక్, గోంటు మహీంద్రా, గోంటుసాయి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సుగవాసి

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు అందరికీ మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారని ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు.

## చరిత్రకు దర్పణం, లూథరన్ చర్చిలో నేడు ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని నూతన చర్చి నిర్మాణం జరిగి, దాదాపు 180 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ఈ చర్చికి ఉన్న ప్రాధాన్యత ఎంతో ఘనమైంది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా కడప కలెక్టరేట్, కేసి కెనాల్ కాల్వ తదితర పురాతనమైన నిర్మాణాలలో ఈ చర్చి నిర్మాణం కూడా జరిగినట్లు విశ్లేషకులు వాదిస్తున్నారు. ముఖ్యంగా చెక్కుచెదరకుండా అప్పటి జర్మన్ ధొరలు ఈ చర్చి నిర్మాణానికి శ్రీకారం చుట్టి క్రైస్తవులకు దేవాలయాన్ని ఎంతో ఆర్భాటంగా నిర్మాణాన్ని చేపట్టారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలోని పురాతనమైన దేవాలయాల్లో ఈ దేవాలయం కూడా ఒకటని చరిత్ర చెబుతున్నది. ముఖ్యంగా క్రైస్తవులు సోమవారం జరగనున్న క్రిస్మస్ పండగ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంలో క్రైస్తవులకు ఒకే ఒక పండుగ అయిన భక్తులు ఎంతో దేవాలయాన్ని అలంకారింపజేసి క్రీస్తు పుట్టుక సందర్భాన్ని కలిగే విధంగా చర్చి ప్రవక్తలు ఏసుప్రభువు పుట్టుక గురించి భక్తులకు వివరిస్తారు. ముఖ్యంగా పురాతనమైన ఈ లూథరన్ దేవాలయం ప్రధాన రహదారికి ప్రక్కనే ఉండడం ఎంతో ఘన చరిత్ర కలిగిన దేవాలయంగా క్రైస్తవులు రంగురంగుల విద్యుత్ కాంతులతో దేవాలయాన్ని అలంకరింపజేసి చిన్నారులు నూతన వస్త్రాలతో అలంకరింపబడి దేవాలయంలో యేసు ప్రభు పశువులపాక ఏర్పాటు చేసి దేవాలయంలో ఎంతో సుందరవదనంగా ఏర్పాటు చేసి క్రిస్మస్ పండుగ వేడుకలను సోమవారం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు భాను, రత్నం , సాల్మన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వెంటనే కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాలి

**మైదుకూరు మేజర్ న్యూస్:** సీఎం వెంటనే కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాలి కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి చాపాడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి తక్షణమే పనులు చేపట్టాలని సీఎంకు అధికార ప్రతినిధి పి .మునిశేఖర్ రెడ్డి లేక ద్వారా కోరినారు. జమ్మలమడుగు మండలం సున్నపరాలపల్లె వద్ద 2019 ఫిబ్రవరి 15న ఉక్కు కర్మాగారం నిర్మాణం కోసం మీరు భూమి పూజ చేసినారు. 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు అయినది. రెండోసారి ఈ ఏడాది ఫిబ్రవరి 15న జె. ఎస్. డబల్యు , ప్రతినిధులతో కలిసి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం మరోసారి భూమి పూజ చేశారు. 9 నెలలు గడిచిన ఇంతవరకు ఒక పిడికెడు మట్టి కూడా ఎత్తలేదు. 2019లో జిల్లా ప్రజలు జిల్లా వాసి ముఖ్యమంత్రి అయితే స్టీల్ ప్లాంట్ గాని ప్రాజెక్టులు గాని రోడ్ల నిర్మాణం గానీ ఇంకా అభివృద్ధి చేస్తారని నిన్ను నమ్మి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలు మరియు రెండు పార్లమెంట్ స్థానాలను భారీ మెజారితో గెలిపించినందుకు కడప జిల్లా ప్రజలకు చేసిన ద్రోహం ఇదా. ఇకనైనా జిల్లా ప్రజలు రాబోయే 2024 ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ తరఫున తెలియజేస్తున్నాము.

## ముఖ్యమంత్రి గారు కడప ఉక్కుపై స్పందించండి: డివైఎఫ్ఐ




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీ కడప జిల్లా మూడు రోజుల పర్యటనలో కడప ఉక్కు పై స్పందించండి అని డివైఎఫ్ఐ సహాయ కార్యదర్శి నంద్యాల. తులసీశ్వర్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఎన్జీఓ కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు కు రెండు సార్లు పునాదులు వేసి వెళ్ళారు అని కానీ అవి శిలా ఫలకాలు కే పరిమితం అయ్యాయి అని పనులు ముందుకు సాగలేదు అన్నారు. కనీసం కేంద్రాన్ని కూడా మన హక్కు అయిన కడప ఉక్కు పై పార్లమెంటులో నిలదీయకపోవడం దారుణం అన్నారు. ఇక్కడి యువత ఉద్యోగాల కోసం వలసలు పోతున్నారు అన్నారు. ప్రభుత్వం స్పందించదు, కానీ ప్రజా ఉద్యమ నాయకులకు అడగనేయకుండా ముందస్తు నిటిసులు, అరెస్టులతో నుర్భందుస్తుంది అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కడప ఉక్కు నిర్మాణ పనులు చేపట్టి యువతకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాం అన్నారు. సమావేశంలో నాయకులు మహేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలు ఆలు పెరగని పోరాటం...

**దువ్వూరు, మేజర్ న్యూస్:** అంగన్వాడి కార్యకర్తలు ఆలు పెరగని పోరాటం చేస్తున్నారు ఆదివారం కూడా మండల కేంద్రమైన దువ్వూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి సిబ్బంది ఉద్యోగ భద్రత జీతాల పెంపు కోసం చేస్తున్న సమ్మె రోజురోజుకు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో అనేక ప్రదేశాలలో అంగన్వాడి స్కూల్స్ మూతపడడం విద్యార్థుల పౌష్టికాహారం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది ఎంతో ఉన్నత ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అక్కడ పనిచేసే సిబ్బంది చేస్తున్న సమ్మె వల్ల వారిపైప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం చివరగా పిల్లల పౌష్టిక ఆహారంపై పడుతున్నదని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత13వ రోజుల నుంచి తమ పిల్లలకు ఎలాంటి పౌష్టికాహారం రావడంలేదని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి తిరిగి యధాస్థితిని పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అంగన్వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిలుచుకొని కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా నిరసన చేశారు. సమ్మెకు మద్దతుగా మిడ్ డే మిల్స్ వర్కర్స్ మద్దతు తెలిపారు.



## బండి కుటుంబ సభ్యులు అధ్యర్యంలో తిరుమలనాద స్వామి కళ్యాణం అన్నదానం

**మైదుకూరు మేజర్ న్యూస్:** బండి కుటుంబ సభ్యులు అధ్యర్యంలో తిరుమల నాద స్వామి కళ్యాణం అన్నదానం మైదుకూరు మండలం మైదుకూరు మున్సిపాలిటీ యల్లంపల్లి గ్రామములో తిరుమల నాద స్వామి మరియు బండి కుటుంబ సభ్యుల ఆడబిడ్డ తిరుమలమ్మ అమ్మవారికి పూజ కార్యక్రమాలు మరియు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గం నుండి ప్రజలు స్వామి వారి దర్శనం నకు బారులు తీరారు. ముకోటి ఏకాదశి రోజున ఉత్తర దర్శనం నా స్వామి వారు విష్ణువు రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు వచ్చిన వారికి స్వామి ప్రసాదాలు మరియు అన్నదానం చేసారు.



## పొర్లు దండాలతో అంగన్వాడీలు నిరసన



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్వాడీ లు రిలే నిరాహార దీక్షలో భాగంగా పొర్లు దండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో తెలంగాణ అంగన్వాడీల కంటే వెయ్యి రూపాయల అదనంగా అక్క చెల్లెమ్మలకు జీతం పెంచుతామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి మాట మరిచారని 12 రోజులుగా అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే కనబడడం లేదా అని అన్నారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఐదు లక్షల రూపాయలు వేతనాలు 26 రూపాయలు వేతనంలో సగం పెన్షన్ ఇచ్చేవరకు పోరాటం కొనిస్తామని ఎన్ని అడ్డంకులైన ఆపేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి, కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు రుక్మిణి, ప్రభావతి, లక్ష్మీదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ సందర్భంగా ముస్తాబైన చర్చిలు





**కలసపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో క్రిస్మస్ సందడి గత వారం రోజులుగా క్రైస్తవులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆనందోసహాలతో జరుపుకునే క్రీస్తు జయంతి పర్వ దినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలను రంగురంగులతో చూడ ముచ్చట గొలిపే విధంగా చర్చిలను ప్రార్థన మందిరాలను అలంక అలంకరణలతో రంగురంగుల లైట్లు పందిర్లు ఆకర్షణీయంగా ఏర్పాటు చేసుకొని నేటి అర్ధరాత్రి నుండి ప్రార్థన మందిరాలు క్రైస్తవ దేవాలయాలలో క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రీస్తు జన్మదిన మహోత్సవాలను జరుపుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే మండలంలోని ప్రతి గ్రామంలో నివాస గృహాలతోపాటు చర్చిలను ముస్తాబు చేసి క్రీస్తు జన్మదిన మహోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు గ్రామ గ్రామాన సందడి జరుగుతుంది మండల కేంద్రమైన కలసపాడులో పరిపేతురు పరి పౌలు దేవాలయం పుల్లారెడ్డి పల్లె ,తెల్లపాడు, మహానంది పల్లె, సింగరాయపల్లె ,లింగారెడ్డి పల్లె శంకవరం రామాపురం రెడ్డి పల్లి గ్రామంలో చెన్నారెడ్డి పల్లెలోని చర్చలకు రంగుల బల్బులతో విద్యుత్ కాంతులతో అలంకరించిన దేవాలయంలో బాల యేసు జన్మదిన కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు విశ్వాసులు విరివిగా పాల్గొని బాలయేసును పూజించి చర్చిలలో ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సీతా రామ లక్ష్మణ హనుమంతుడుల ప్రతిష్ట

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం లో ఆదివారం మాధవరంపొడు హరిజనవాడ లో సీతారాములు, లక్ష్మణుడు ,హనుమంతుడు ల సమేత స్వాములవారు చర ప్రతిష్ట సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై ,స్వామివారికి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఎంపీటీసీ మహేష్, నగిరిపాడు, శివారెడ్డి, స్థానికులు బుజ్జన్న, శంకర య్య, జయన్న, రాంచం ద్రయ్య, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిభిరం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని చౌడ సముద్రం గ్రామంలో ఆదివారం పుట్టా వెంకటరమణప్ప పుట్టా రాజమ్మ గార్ల శతజయంతి జ్ఞాపకార్థం వారి కుమారుడు పుట్టా శేఖర్ గుప్త ఆధ్వర్యంలో 15 మంది ఎంబిబిఎస్ డాక్టర్లచే పుట్టా సుదీప్, సంతోష్, శ్రీకాంత్, కేశవమూర్తి, నాగసాయి సుకుమార్, గురు రాజ్, పవన్ కుమార్, మానస, నిరీష్ రెడ్డి, నాగూర్ శివారెడ్డి,మహేష్ రెడ్డి, హరి కుమార్ రెడ్డి,రెడ్డి ప్రసాద్, పి ఎం పి రామచంద్రారెడ్డి లు ఉచిత వైద్య సేవలు, మందులు సమీప గ్రామాల ప్రజలకు అన్ని రకములైన జబ్బులుకు వైద్య సేవలు అందించారు. గ్రామస్తులు పుట్ట శేఖర్ గుప్తా మరియు వారి కుటుంబ సభ్యుల సేవలపై హర్షం వ్యక్తం చేశారు.

